ప్రజాశక్తి

బుధవారం 27 ఆగస్టు 2025

12 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

వార్త 3లో..

విశాఖ వన్ టౌన్ ఏరియాలో వర్షంలోనే సాగుతున్న రాకపోకలు

ఎడతెరిపిలేని వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- కూలిన చెట్లు, ప్రహరీలు
- కొండవాలు ప్రజల్లో భయాందోళన
- జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం

పూజా సామగ్రి ధరలకు రెక్కలు

వార్త 4లో..

బలమైన శక్తిగా నావికాదళం

దేశ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

వార్త మొయిన్‌లో...

మెగా డిఎస్‌సిలో జిల్లా టాపర్‌గా శ్రావణి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : మెగా డిఎస్‌సి 2025లో మరడాన శ్రావణి స్కూల్ అసిస్టెంట్ విభాగంలో ఇంగ్లీష్ సబ్జెక్టులో 86 మార్కులు సాధించి విశాఖపట్నం జిల్లా టాపర్‌గా నిలిచింది. జోన్ 1 మోడల్ స్కూల్ టిజిటి విభాగంలో ఇంగ్లీష్‌లో 78 మార్కులు సాధించి 15వ ర్యాంకు దక్కించుకుంది. ఇలా ఒకేసారి రెండు పోస్టులకు ఎంపికై అందరితో శభాష్ అనిపించుకుంది. ఆమె ప్రాథమిక, ఉన్నత విద్య శ్రీహరిపురంలోనూ, కళాశాల విద్య గాజువాకలోనూ కొనసాగింది. ఆమెకు గతంలో గ్రామ సచివాలయం ఉద్యోగం వచ్చినా, వదులుకొని ఉపాధ్యాయ ఉద్యోగ సాధనపైనే గురిపెట్టి సాధించింది. గృహిణిగా ఇంటి పనులు చేసుకుంటూ, దూర విద్య ద్వారా డిగ్రీ, పీజీ చదువుకొని ఎటువంటి శిక్షణ లేకుండా జిల్లా టాపర్‌గా నిలిచింది. శ్రావణి తండ్రి మరడాన లక్ష్మునాయుడు చిరు కాంట్రాక్టర్. జివిఎంసి 62వ వార్డు పరిధి గుడివాడ అప్పన్న కాలనీ గ్రామ సంఘం అధ్యక్షునిగా పనిచేశారు. తల్లి సావిత్రి గృహిణి. శ్రావణికి విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కునుకువానివలస గ్రామానికి చెందిన కునుకు త్రినాథరావుతో వివాహమైనది. ఆమె కుమార్తె శ్రీవిద్య ఇంటర్ బైపిసి, కుమారుడు సాయి వైభవ్ డిగ్రీ చదువుతున్నారు. శ్రావణి ఎన్నడూ తన లక్ష్యాన్ని వీడలేదు. లక్ష్య సాధనకు అంకితమై కృషి చేస్తే వివాహం, పిల్లలు, కుటుంబ బాధ్యతలు ఆటంకం కావని నిరూపించింది. విజయం సాధించి జిల్లాకే టాపర్‌గా నిలిచింది. శ్రావణి పట్టుదలగా తను అనుకున్న లక్ష్యం సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

శ్రావణి

మీడియాతో మాట్లాడుతున్న విశాఖ ఎంపీ శ్రీభరత్, పక్కన పల్లా, విష్ణుకుమార్‌రాజు

ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ జరగదని, ప్లాంట్‌పై అబద్ధపు ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులను నమ్మొద్దని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. మంగళవారం తన నివాసంలో విశాఖ పార్లమెంట్ పరిధిలోని కూటమి ఎమ్మెల్యేలతో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. స్టీల్‌ప్లాంట్‌ను లాభాల్లోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం ఉక్కు కర్మాగారంలోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయని, ఖర్చులు తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్లాంట్‌కు సంబంధించిన భూములను అమ్మే ప్రశ్నే లేదన్నారు. ఎన్‌ఎండిసికి కేవలం లీజ్ బేసిస్‌లో మాత్రమే ఇచ్చామన్నారు. రాబోయే రోజుల్లో కర్మాగారానికి సంబంధించిన వివిధ సమస్యలకు సమగ్ర పరిష్కారాలు లభిస్తాయన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు నడుస్తున్నాయి కాబట్టి ప్లాంట్ లాభాల దిశగా వెళ్తోందన్నారు. గత 30 సంవత్సరాలుగా వెయ్యికిపైగా కాంట్రాక్టర్లు, దాదాపు 15 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్లాంట్‌లో పనిచేస్తూనే ఉన్నారన్నారు. ప్రస్తుతం యాజమాన్యం ఆలోచనంతా ఖర్చులు తగ్గించుకోవడంపైనే ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తున్నామని విఎంఆర్‌డిఎ చైర్మన్ ప్రణవ్‌గోపాల్ అన్నారు. మంగళవారం నగరంలోని అశీలమెట్ట జంక్షన్‌వద్ద వేమన మందిరం ఫంక్షన్ హాల్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు 600 మంది జర్నలిస్టులకు మట్టివినాయక విగ్రహాలు, వినాయక వ్రతకల్పం పుస్తకాలు, పూలు, పండ్ల మొక్కలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ మట్టిగణపతినే ప్రతి ఒక్కరూ పూజించాలన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా జర్నలిస్టు మిత్రులకు గణేశ పూజా సామగ్రి అందచేయడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు డిమాండ్ల సాధన కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులకు దశలవారీగా వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జివిఎంసి ఉద్యానవన విభాగం డైరెక్టర్ మూల దామోదర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఫెడరేషన్ విశాఖ జిల్లా అధ్యక్షుడు పోతుమహంతి నారాయణ్, ఫెడరేషన్ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బ్రాడ్‌కాస్ట్ అధ్యక్షుడు ఈతోతి ఈశ్వర రావు, కార్యదర్శి కె.మదన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్‌పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ధవలేశ్వరపు రవికుమార్, ఉపాధ్యక్షులు బండారు శివప్రసాద్‌కృష్ణమూర్తి నాయుడు, ఎమ్మెస్సార్ ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల పెంఛన్ల పునరుద్ధరణకు..

వినూత్న నిరసన

వినాయకుని విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు, వికలాంగులు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రద్దు చేసిన వికలాంగుల పెంఛన్లను పునరుద్ధరించాలని సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎల్లమ్మ తోటలో వినాయకుని విగ్రహం ముందు వినూత్న రీతిలో సిపిఎం నాయకులు, వికలాంగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్లు రద్దు చేయడం ద్వారా చంద్రబాబు ఏం సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఎన్నికల ముందు సూపర్ సిక్స్ రంగుల కల చూపించి అధికారంలోకి వచ్చిన తర్వాత పథకాల్లో కోతలు పెట్టడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని విమర్శించారు. విదేశీ, స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా ప్రభుత్వ భూములు అప్పగించి, అనేక రాయితీలు ప్రకటించి, వికలాంగుల నోటి కూడు లాగేయడం అన్యాయమని వాపోయారు. వారికి జోలికి వస్తే సిఎం కుర్చీని లాగేయడం ఖాయమని హెచ్చరించారు. నేను ఉన్నాను, నేను ప్రశ్నిస్తానని గర్జించిన పవన్ కల్యాణ్ వికలాంగులకు ఇంత అన్యాయం జరుగుతుంటే నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. పార్టీ సీనియర్ నాయకులు వై.రాజు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్యులపై ఒత్తిడి తెచ్చి సదరం సర్టిఫికెట్లలో వైకల్య శాతాలను మార్చివేయడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో దానయ్య, కె.నర్సింగరావు, ఎం.చంద్రమౌళి, వై.శ్రీను, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ పల్సర్ పండగ ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : బజాజ్ ఆటో లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో తన హ్యాట్రిక్ ఆఫర్‌ను మంగళవారం నుండి అమలు చేస్తున్నట్లు సంస్థ విశాఖపట్నం జిఎం ప్రకాష్ తెలిపారు. మంగళవారం ఇసుకతోట వద్ద ఉన్న బజాజ్ షోరూమ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పరిమిత కాల హ్యాట్రిక్ ఆఫర్‌లో ప్రత్యేక ధరలు, నగదు ప్రయోజనాలు, ఇతర డిస్కౌంట్లను పల్సర్ శ్రేణిపై ట్రిపుల్ ప్రయోజనాన్ని రైడర్‌లకు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆఫర్లు దాదాపు అన్ని పల్సర్ మోడళ్లపై ఉన్నాయని, ఈ హ్యాట్రిక్ ఆఫర్ ద్వారా కస్టమర్లకు రూ. 10 వేలు విలువైన ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. నూతన వాహనం కొనుగోలుపై క్యాష్‌బ్యాక్ ఆఫర్, బీమా పొదుపు ప్రాసెసింగ్ రుసుము రద్దు వంటి సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఈ ఆఫర్స్ ఆంధ్రప్రదేశ్‌లో దసరా వరకు ఉంటాయని, ఇప్పటివరకు సంస్థ అందించిన అతిపెద్ద ఆఫర్లలో ఇదొకటని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిఆర్ఎస్ నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి పరిధిలోని జనన మరణ నమోదుల కోసం అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్, క్లినిక్స్ సిఆర్ఎస్ పోర్టల్ (సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్)లో నమోదు ప్రక్రియ తప్పనిసరని కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రక్రియ వల్ల జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో ప్రజలకు సేవలు సులభతరం అవుతాయన్నారు.

ఎడతెరిపిలేని వర్షం

- లోతట్టు ప్రాంతాలు జలమయం - కూలిన చెట్లు, ప్రహరీలు
- కొండవాలు ప్రజల్లో భయాందోళన
- అప్రమత్తమైన జిల్లా అధికార యంత్రాంగం
- కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు

గాజువాక వాంబే కాలనీలో నేలకూలిన ప్రహరీ

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. విశాఖ నగరంలోని ఎంవిపి.కాలనీ సహ పలుచోట్ల వృక్షాలు, ప్రహరీగోడలు కూలాయి. కొండవాలు ప్రాంతాల ప్రజల్లో భయాందోళన నెలకొంది. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితులను అధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకుని తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదిలి రాబోయే రెండు రోజుల్లో మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ మంగళవారం రాత్రి హెచ్చరించింది. దీంతో విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ జిల్లా యంత్రాంగాన్ని, పలు శాఖలను అప్రమత్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు పంటలపై తాజా పరిస్థితులను అంచనా వేసి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. విశాఖ జిల్లా కలెక్టరేట్‌లో 24 గంటలూ పనిచేసేలా కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేశారు. వర్ష పరిస్థితులను జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీశంకర్ పర్యవేక్షణ చేస్తున్నారు. కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో 08912590100/ 2590102 నెంబర్లను అందుబాటులోకి తెచ్చారు.

వన్‌టౌన్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

వర్షం ఇలా..

మంగళవారం ఒక్కరోజే 5 సెంటీమీటర్ల వర్షం విశాఖ జిల్లా అంతటా పడింది. అత్యధికంగా భీమిలిలో 59.6 మిల్లీమీటర్లు పడగా అత్యల్పంగా పద్మనాభంలో 39.8 మిల్లీమీటర్లు నమోదైంది. పెందుర్తి, మహారాణిపేట, ములగాడ, గాజువాక, ఆనందపురం, పెదగంట్యాడ, విశాఖపట్నం తదితర చోట్ల 50 మిల్లీమీటర్ల మేర వర్షపాతం నమోదైంది. 11 మండలాల్లో కలిపి 50.2 మిల్లీమీటర్లు అంటే 5 సెంటీమీటర్ల వర్షపాతం జిల్లా అంతటా నమోదైంది.

బుచ్చయ్యపేట : మండలంలో మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో పొలాలు జలమయమయ్యాయి. చెరువుల్లోనికి వర్షపు నీరు చేరుతుంది. రైతులు దుక్కులు దున్ని దమ్ము చేస్తున్నారు. జోరు వర్షంలో సైతం మహిళలు వరి నాట్లు వేస్తూ వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

వాంబే కాలనీలో కూలిన ప్రహరీ

గాజువాక : జివిఎంసి 65వ వార్డు పరిధి వాంబే కాలనీలో కురిసిన వర్షానికి వెంకటేశ్వర గుడికి ఆనుకొని ఉన్న గృహాల ప్రహరీ నేలకూలింది. కొండపైన రాళ్లు కిందకి పడ్డాయి. దీంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

నేరాలు ఘోరాలు

అదృశ్యమైన యువతి ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఈ నెల 5న అదృశ్యమైన జివిఎంసి ఒకటో వార్డు కొండ పేటకు చెందిన రేఖ శ్రావణి (19) ఆచూకీ ఎట్టకేలకు లభ్యమైనట్లు ఎస్ఐ ఎన్.శ్రీనివాసరావు మంగళ వారం తెలిపారు. శ్రావణి మధురవాడలో ప్రైవేట్ మెడికల్ ల్యాబ్‌లో పని చేసేది. ఈ నెల 5వ తేదీన ఇంటి నుంచి బయలుదేరిన ఆమె ఇంటికి రాలేదు. స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద కుటుంబీకులు వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఆమె తల్లి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టి యువతి ఆచూకీని కనిపెట్టారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు యువతిని అప్పగించారు.

బాలికపై అత్యాచారం కేసులో 20 ఏళ్లు జైలు

ప్రజాశక్తి- లీగల్ : ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక అఘాయిత్యం చేసిన అభియోగం రుజువు కావడంతో ఒక వ్యక్తికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.ఐదు వేలు జరిమానా విధిస్తూ నగరంలోని బాలికలపై లైంగిక వేధింపుల కేసుల విచారణ ప్రత్యేక జిల్లా న్యాయమూర్తి మంగళవారం తీర్పు చెప్పారు. జరిమానా చెల్లించిన పక్షంలో మరో మూడు నెలలు సాధారణ శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. జరిమానా సొమ్ములోని రూ.4 వేలుతోపాటు బాధిత బాలికకు పరిహారం కింద రూ.3 లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని తీర్పులో పేర్కొన్నారు. జరిమానాలో మిగిలిన రూ.వెయ్యి రాష్ట్ర ప్రభుత్వానికి చెందాలని పేర్కొన్నారు. ఈ కేసులో ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వాదనలు వినిపించిన భత్తి రాజశేఖర్ అందించిన వివరాలిలా ఉన్నాయి. భీమునిపట్నం మండలం తాటితూరులో నివసిస్తున్న శరగడ సన్యాసిరావు (45) 2024 ఏప్రిల్ 30వ తేదీన సుమారు ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో బాధిత బాలికను తన మోపెడ్‌పై రాజు గారి తోటలోకి తీసుకెళ్లి రెండు మొక్కజొన్నలను బాధిత బాలికకు ఇచ్చి తదుపరి లైంగిక అఘాయిత్యానికి పాల్పడ్డాడు. రాజు గారి తోటకు ఆవును మేపుటకు వెళ్లిన బాధిత బాలిక నాన్నమ్మకు ఏడుస్తూ కనిపించింది. బాలికను నాన్నమ్మ ఆరా తీయగా జరిగిన విషయాన్ని వివరించింది. రాజు గారి తోటలోని మిల్లు డ్రైవర్‌ను ప్రశ్నించగా సన్యాసిరావు ఆమెను తన మోపెడ్‌పై తీసుకెళ్లాడని చెప్పాడు. సచివాలయంలోని మహిళా పోలీస్ కానిస్టేబుల్‌కు ఫిర్యాదు ఇవ్వగా భీమునిపట్నం పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరపరిచారు. తదుపరి దర్యాప్తు చేసి నేరాభియోగపత్రం అప్పటి ఎసిపి సిహెచ్ వివేకానంద న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారించి న్యాయమూర్తి నిందితునిపై నేరం రుజువైనందున పైవిధంగా తీర్పు వెల్లడించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి- ఆనందపురం : ఆనందపురం మండలం బంటుపల్లి పంచాయతీలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డులను వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోన పైడిరాజు, టిడిపి నాయకులు బంటుపల్లి గోవిందరావు, మీసాలు అప్పలరాజు, విఆర్ఓ పుష్పలత, రేషన్ డీలర్ అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు దొంగతనాల్లో నిందితునికి జైలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మండల పరిధిలో గతేడాది వేర్వేరు ప్రాంతాల్లో 2 పల్సర్ బైక్ లు, ఆటో దొంగిలించిన 3 కేసుల్లో పాత మధురవాడకు చెందిన టేకుపూడి కనకరాజు (21)కు స్థానిక కోర్టు ఒక్కో కేసులో 14 నెల చొప్పున జైలు శిక్ష, రూ.3 వేలు చొప్పున జరిమానా విధించినట్లు స్థానిక నేర విభాగం ఎస్ఐ ఎస్.సూర్యప్రకాశరావు మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జివిఎంసి నాలుగో వార్డు, మంగమారిపేటకు చెందిన వాసుపల్లి అప్పలస్వామికి చెందిన పల్సర్‌బైక్‌ను, జివిఎంసి రెండో వార్డు పరిధి సంగివలసకు చెందిన చెల్లూరి దేముడుకు చెందిన బజాజ్ పల్సర్ బైక్‌ను, జివిఎంసి ఒకటో వార్డు బాలాజీ నగర్‌కు చెందిన నమ్మి రాముకు చెందిన ఆటోను గతేడాది దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అప్పట్లోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో భాగంగా పోలీసులు కోర్టుకు సమర్పించిన సాక్ష్యాధారాలు రుజువు కావడంతో స్థానిక మేజిస్ట్రేట్ పి.స్వాతిభవానీ పై విధంగా తీర్పు చెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

వికలాంగ ఉపకరణాలకు 30 మంది గుర్తింపు

ప్రజాశక్తి- పద్మనాభం : ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన పద్మనాభం మండల కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన వికలాంగ ఉపకరణాల గుర్తింపు శిబిరంలో 30 మందిని గుర్తించారు. ఈ శిబిరానికి 80 మంది హాజరు కాగా పరీక్షించి ఉపకరణాలు అవసరమైన 30 మందిని గుర్తించారు. ఈ కార్యక్రమంతో మండల పరిషత్ అధ్యక్షులు కె.రాంబాబు, ఎంపిడిఒ ఎం.విజయకుమార్, మండల వైద్యాధికారి లీలాప్రసాద్, ప్రజా ప్రతినిధులు, ది ఎబిలిటీ పీపుల్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది వంశీ తదితరులు పాల్గొన్నారు.

క్లాప్ డ్రైవర్‌పై దాడి హేయం

ప్రజాశక్తి -భీమునిపట్నం : విధినిర్వహణలో ఉన్న దళితుడైన క్లాప్ వాహన డ్రైవర్ ఇంటి శ్రీనివాస్‌పై జోనల్ కమిషనర్ బమ్మి అయ్యప్పనాయుడు దాడికి పాల్పడడాన్ని ఖండిస్తూ మంగళవారం మండలంలోని తాళ్లవలస జంక్షన్‌లోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో దళిత సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర నాయకులు భాగం గోపాలరావు మాట్లాడుతూ, జివిఎంసి రెండో వార్డు పరిధి ఆదర్శనగర్-2 సచివాలయం పరిధిలో విధుల్లో ఉన్న దళిత కులానికి చెందిన క్లాప్ వాహన డ్రైవర్‌పై జోనల్ కమిషనర్ పరుష పదజాలంతో దూషించి, దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జోనల్ కమిషనర్‌పై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు పెట్టాలని, అతన్ని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. దళిత సంఘం నాయకులు బోని సన్నిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు ఎస్.రాంబాబు, వై.రామారావు, బి.అప్పారావు పాల్గొన్నారు.

తాళ్లవలస జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న దళితులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి 8వ వార్డు పరిధిలో రూ.2.71 కోట్లతో ప్రతిపాదించిన రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం సాగర్‌నగర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రూ.16 కోట్లతో సాగర్ నగర్ బీచ్ సుందరీకరణకు ప్రణాళికను సిద్ధం చేశామని, రూ.3 కోట్లతో ఈట్ స్ట్రీట్ ప్రారంభిస్తున్నామని వివరించారు. వైసిపి హయాంలో అయిదేళ్ల పాటు అభివృద్ధి అన్న పదాన్ని రాష్ట్ర ప్రజలు పూర్తిగా మర్చిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. సాగర్‌నగర్, రాజీవ్ నగర్, వాడపాలెం, చిన్న రుషికొండ, పెద్ద రుషికొండ, తిమ్మాపురం, వికలాంగుల కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రతిపాదించిన 14 అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చెట్టిపల్లి గోపి, శాఖరి శ్రీనివాస్, మంగాదేవి, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, గరే గురునాథ్, లొడగల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

NOTICE
IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) YELLAMANCHILI
O.S. 223/2018

Between:
Karri Venkata Kasi Malli Narayana Rao @ Srinu ....Plaintiff
And:
Surada Apparao and others . . . Defendants
1st Defendant:
Surada Apparao, S/o Somesu, age 60 years, Business
R/o D.No.33-22-209, Sriharipuram, Visakhapatnam.
That the 1 Defendant in the above matter i.e., you avoiding service of summons through court or R.P. some how or other hence this notice. Therefore take notice that you should appear in person or through Advocate on **29-08-2025 at 10.30 A.M** before the Hon'ble Principal Civil Judge (JUNIOR DIVISION), Yellamanchili failing which an order will passed against you, setting you ex-parte.
P.V.RAMANA
Advocate for Plaintiff
Yellamanchili
Yellamanchili
Dt. 27-08-2025

NOTICE
IN THE HONOURABLE COURT OF PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) YELLAMANCHILI
I.A. 308/2024 O.S. 215/2007

Between:
Jagarapu Satyavathi ...Petitioner/plaintiff
And:
Jagarapu Musili Paradesi Naidu and others ...Respondents/Defendants
To:
R-5: Gandi Paiditalli @ Punyavathi, W/o Mutyala Naidu, Haripalem Village, Atchutapuram Mandal, Anakapalli District
That the petitioner filed a petition before the Honble court against the respondents in the above matter, you avoiding service of notices through court or R.P. somehow or other hence this notice. Therefore take notice that you should appear in person or through Advocate on **29-08-2025 at 10.30 A.M** before the Hon'ble Principal Civil Judge(JUNIOR DIVISION), Yellamanchili failing which an order will passed against you, setting you ex-parte.
S.APPALA NAIDU
Advocate for Petitioner/Plaintiff
Yellamanchili
Yellamanchili
Dt. 27-08-2025

NOTICE
IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) YELLAMANCHILI
I.A.1038/2018 O.S. 223/2018

Between:
Karri Venkata Kasi Malli Narayana Rao @ Srinu ...Petitioner/Plaintiff
And:
Surada Apparao and others ..Respondents/Defendants
1st Respondent/Defendant:
Surada Apparao, S/o Somesu, age 60 years, Business
R/o D.No.33-22-209, Sriharipuram, Visakhapatnam.
That the 1st Respondent/ Defendant in the above matter i.e., you avoiding service of Notice through court or R.P. some how or other hence this notice. Therefore take notice that you should appear in person or through Advocate on **29-08-2025 at 10.30 A.M** before the Hon'ble Principal Civil Judge (JUNIOR DIVISION), Yellamanchili failing which an order will passed against you, setting you ex-parte.
P.V.RAMANA
Advocate for Plaintiff
Yellamanchili
Yellamanchili
Dt. 27-08-2025

ఘనంగా అమ్మానాన్న ట్రస్టు వార్షికోత్సవం

ప్రజాశక్తి -ములగాడ : అమ్మ నాన్న చారిటబుల్ ట్రస్ట్ 9వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్టు వార్షికోత్సవం, మదర్ థెరిసా జయంతిని 59వ వార్డు పరిధి గణపతినగర్ అంగన్వాడీ కేంద్రం, జివిఎంసి స్కూల్ పిల్లల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు రేవళ్ళ సత్యనారాయణ మాట్లాడుతూ, మదర్ థెరిసా పుట్టిన రోజున అమ్మానాన్న చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ట్రస్టు పెట్టక ముందు 16 సంవత్సరాలు, పెట్టిన తరువాత తొమ్మిదేళ్ళగా అమ్మ నాన్న జ్ఞాపకార్థం తన కున్న అవకాశం మేరకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా చలివేంద్రాల ఏర్పాటు, హెల్మెట్ ధారణ, డెంగీ, మలేరియాపై అవగాహన ర్యాలీలు, వృద్ధులు, వితంతువులకు చీరల పంపిణీ, పాలు, రొట్టె, పండ్లు పంపిణీ తదితర కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. కరోనా సమయములో ఎంతో మందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు చెప్పారు. నిరక్షరాస్యులకు చదువు చెప్పించే కార్యక్రమం కూడా చేసినట్లు వివరించారు. అంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు గత 15 ఏళ్లుగా సీమంతం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం పిల్లలకు స్టీల్ టిఫిన్ బాక్స్‌లు, బిస్కెట్ ప్యాకెట్లు , ప్రూటీలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గణపతినగర్ గ్రామస్తులు అర్జున్, అప్పలరాజు, చిరంజీవి, మడక ఎర్రయ్యమ్మ, ఎదురు సత్యనారాయణ, ఎడ్ల సత్యనారాయణ, బుల్లబ్బాయి, సరోజ, లక్ష్మి, చందు, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

రక్తదానం

ప్రజాశక్తి-సీతమ్మధార : డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కాలేజీ, రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ సర్కిల్ ఇండియా, రోటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యాన మంగళవారం కళాశాల ప్రాంగణంలోని బ్లాక్-5 న్యూ సెమినార్ హాల్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల మధ్య కూడా విద్యార్థులు, సిబ్బంది ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ శిబిరంలో ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూజా సామగ్రి ధరలకు రెక్కలు

వర్షంలోనూ జోరుగా అమ్మకాలు

తగరపువలస మార్కెట్ వద్ద వర్షంలోనూ పూజా సామగ్రి అమ్మకాలు

ప్రజాశక్తి -తగరపువలస : వినాయక చవితి పండగ సందర్భంగా పూజా సామగ్రి ధరలకు ఒక్క సారిగా రెక్కలు వచ్చాయి. గతేడాదితో పోలిస్తే రెట్టింపు ధరలు పలికాయి. సంప్రదాయ బద్ధంగా పండుగ జరుపుకోవాల్సి రావడంతో ధరలు రెట్టింపైనా కొనక తప్పడం లేదని పలువురు తమ అభిప్రాయం వెలిబుచ్చారు. స్థానిక ప్రైవేట్ మార్కెట్ వద్ద మెయిన్ రోడ్డు డివైడర్‌పైన, రోడ్డుకు ఇరువైపులా పూజా సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి. ఓ వైపు భోరున వర్షం కురుస్తున్నా సరే, మరో వైపు పూజా సామగ్రి కొనేందుకు జనం ఎగబడటం కనిపించింది గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ధరలు రెట్టింపయ్యాయి. పూజా సామగ్రికి అవసరమైన ఉసిరి, తులసి, మామిడి, జామి, మారేడు పత్రి రూ.20, కొబ్బరి కాయ రూ.50, 12 అరటి పండ్లు రూ.90, వెలగకాయ, దానిమ్మ ధర రూ.20 చొప్పున, బత్తాయి రూ.10, ఏపిల్ రూ.25 నుంచి రూ.30కి విక్రయించారు. మట్టి వినాయక బొమ్మల ధరలు కూడా అమాంతం పెరిగాయి. ఇళ్లల్లో పూజ చేసుకునేందుకు వినాయకుని బొమ్మ ధర రూ.30 నుంచి రూ.300 వరకు ఉన్నాయి.

పెందుర్తి : అల్ప పీడనం కారణంగా మంగళవారం ఎడతెరిపి లేని వర్షం కురవడం, బుధవారం వినాయక చవితి కావడంతో పూజా సామగ్రి కొనుక్కొనేందుకు ప్రజలు పలు ఇబ్బందులు పడ్డారు. పెందుర్తి పరిసర బజార్లు, ఫుట్ పాత్‌లపై పూజా సామగ్రిని పెట్టి వ్యాపారులు ప్రజల రాక కోసం ఎదురుచూశారు. వర్షం కారణంగా వ్యాపారాలు సరిగా సాగలేదని వ్యాపారులు చెబుతున్నారు.

కుమార్‌రాజు సాహితీ సేవ అభినందనీయం

ప్రజాశక్తి -ములగాడ : ప్రముఖ సాహితీ వేత్త, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్‌రాజు సాహితీ సేవ అభినందనీయమని చిత్రకళా పరిషత్తు అధ్యక్షులు సుంకర చలపతిరావు అన్నారు. మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో బుధవారం జరిగిన అభినందన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుమార్‌రాజు సాహిత్య, సాంస్కృతిక, కళా, సేవా రంగాలకు ఎనలేని సేవ చేస్తున్నారని, అందుకే ఆయనను విశ్వసాహితీ కళావేదిక ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షులుగా నియమించిందని తెలిపారు. ఆయన నేతృత్వంలో విశ్వసాహితీ కళావేదిక మంచి సాహిత్యాన్ని, కళలను అందరికీ అందుబాటులోకి తీసుకొస్తుందని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయ సేవా పథకం జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ప్రముఖులను సన్మానించడం సమాజ కర్తవ్యం అన్నారు. గ్రంథాలయాధికారి వి.అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మదర్ థెరిసా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు ద్వారపూడి శ్రీనివాస మనోహర్, జాతీయ సేవా పథక కార్యకర్తలు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

పలుచోట్ల మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

ప్రజాశక్తి- యంత్రాంగం

వినాయక చవితి సందర్భంగా పలుచోట్ల మంగళవారం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీచేశారు.

ఆనందపురం : వినాయక చవితి సందర్భంగా ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యాన 350 మట్టి వినాయక ప్రతిమలను సిబ్బంది, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శంభుప్రసాద్, సిఎంఒ డాక్టర్ పివిఎస్.సుబ్బరాజు పాల్గొన్నారు.

మాధవధార : ప్రముఖ రియల్ వ్యాపార సంస్థ హైవే వెంచర్స్ ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన మట్టి వినాయక విగ్రహాలను ప్రాంతీయ విజిలెన్స్ అండ్ పోస్ట్ అధికారి కింజరాపు ప్రభాకర్, 14వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్‌రాజు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో చింతల హేమారావు, రమణారావు, మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 27వ వార్డు జనసేన అధ్యక్షులు గుండు సురేష్‌బాబు ఆధ్వర్యాన రామటాకీస్ జంక్షన్ వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నారా నాగేశ్వరావు, సతీష్, గోవింద్, లలిత, రమేష్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ : గీతం స్కూల్ ఆఫ్ పర్యావరణ శాస్త్ర విభాగం, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో మట్టితో తయారైన వినాయక ప్రతిమలను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం జివిఎస్ఐబి డీన్ ప్రొఫెసర్ రాజా ఫణిపప్పు పంపిణీచేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు ఎస్.అనంతరామకృష్ణ, కె.వేదవతి, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

తగరపువలస : స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మట్టి గణపతి విగ్రహాలను అవంతి విద్యా సంస్థల చైర్మన్,

అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులకు, సిబ్బందికి మట్టి గణపతి విగ్రహాలను అందజేస్తున్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు

మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కళాశాల అధ్యాపకులకు, సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ డాక్టర్ ఎ.చంద్రశేఖర్, పాల్గొన్నారు

భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ, అకాడమీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.సహదేవుడు పాల్గొన్నారు.

ఆరిలోవ : జివిఎంసి 10వ వార్డులో ప్రజలకు 1000 మట్టి వినాయక ప్రతిమలను కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీరాజశేఖర్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప రుద్ర పంపిణీచేశారు. కార్యక్రమంలో గాడు అప్పలనాయుడు, బండి రాజా రమేష్, మద్దిల రాజేష్ పాల్గొన్నారు.

తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ దివీస్ సంస్థ ఆధ్వర్యంలో చిప్పాడ, మూలకుద్దు, పెదనాగమయ్య పాలెం, గుడివాడ తదితర గ్రామాల ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దేవేందర్, ఎల్వి.రమణ, వైఎస్.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం జంక్షన్ వేములవలసలోని షిరిడి సాయి సెల్ కార్నర్ ఆధ్వర్యాన మేడిశెట్టి రాంజీ సొంత నిధులతో సుమారు 2 వేల మట్టి వినాయక విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పతివాడ కృష్ణంరాజు, రౌతు శ్రీను, చందక శంకర్ పాల్గొన్నారు. ఒఎన్‌జి ఫౌండేషన్ ఆధ్వర్యాన పెద్దిపాలెంలో 500 మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు దళాయి వెంకట బంగారి, అడ్డూరి సురేష్, మొల్లి శంకర్ పాల్గొన్నారు.

గాజువాక : జివిఎంసి 87వ వార్డు పరిధి కణితి కళింగ వీధి రామాలయంలో బొడ్డ గోవింద ఆధ్వర్యాన మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో దుగ్గపు దానప్పలు, ప్రగడ శంకర్రావు, ప్రగడ అప్పలనాయుడు పాల్గొన్నారు. శీలానగర్ అనురాధ పెట్రోల్ బంకులో 3000 విగ్రహాలను పంపిణీ చేశారు.

అనకాపల్లి : స్థానిక డైట్ కళాశాలలో చైర్మన్ దాడి రత్నాకర్ మట్టి వినాయక ప్రతిమలను, వ్రతకల్పం, పాలవెల్లిలను కళాశాల సిబ్బందికి, విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మునగపాక : మండల కేంద్రం మునగపాకలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాడి శివ, ఉల్లింగల గోవింద, మల్ల వరాహ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : కె.కోటపాడు రామకోవెల ప్రాంగణంలో మహిళలకు మట్టి వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్, టిడిపి నాయకులు దాడి ఎరుకునాయుడు, దోకల నరసింహమూర్తి, జూరెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్ టీచర్ వై.సముద్రం (సాగర్) మార్గదర్శకత్వంలో విద్యార్థులు మట్టి బొమ్మలు తయారు చేసి ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-1 సిహెచ్.ఉమా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : పాయకరావుపేట పట్టణంలోని మంగవరం రోడ్డు జంక్షన్ వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి వారి ఆలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలు, పూజా విధానం పుస్తకములు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జూరెడ్డి చిరంజీవి, జగతా శ్రీనివాస్, చిక్కాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

అచ్యుతాపురం : స్థానిక కైట్స్ కళాశాల నిర్వాహకులు రెడ్డి చిరంజీవి, గణేష్, విష్ణు డెంటల్ వైద్యులు ఏ.సుధీర్ చేతుల మీదుగా మంగళవారం విద్యార్థులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. లారస్ కంపెనీ ఆధ్వర్యంలో దిబ్బపాలెంలో మట్టి విగ్రహాలను అందించారు.

నర్సీపట్నంటౌన్: పట్టణంలో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం ఆర్డీవో వివి రమణ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు డి.గోపీనాథ్, సభ్యులు కె.వి . రమణ, ఏ.రమణమూర్తి, జీ.వి .రమేష్, అల్లు అప్పారావు, డిఎస్ వి.ప్రసాద్, చిన్నారావు, నరసింహం, అప్పలనాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నంటౌన్: నాతవరం మండల కేంద్రంలో మంగళవారం జనసేన నేత అల్లాడి సురేష్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాలను ఆ పార్టీ ఇంచార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సెక్రటరీ పంచాడ హరినాథ్, నాతవరం మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వలగల వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ పోలిపల్లి శ్రీను పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలో గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సత్య కుమార్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులతో మట్టి వినాయకుని తయారీ పోటీలు నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన, మానసిక వైకల్యం విద్యార్థి సత్తిరెడ్డి దినేష్ వినాయకుని ప్రతిమను చక్కగా తయారు చేయడంతో పలువురు అభినందించారు. ప్రత్యేక విద్యార్థులకు తర్ఫీదు నివ్వడంతో అన్నింటిలోనూ రాణించ గలుగుతున్నారని పాఠశాల ప్రత్యేక బోధన ఉపాధ్యాయురాలు షేక్ యాస్మిన్ అన్నారు.

సమానపనికి సమాన వేతనం చెల్లించాలి

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు

మహాసభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-గోపాలపట్నం : సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) 11వ జిల్లా మహాసభలను గోపాలపట్నంలోని కుమారి కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ, కరోనా సమయంలో ఫ్రెండ్ వారియర్స్ లిస్టులో పారిశుధ్య కార్మికులను అభినందించిన ప్రభుత్వం వారికి జీతాలు పెంచటానికి ఇష్టపడటంలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులంతా ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ మాట్లాడుతూ, సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యదర్శి నివేదికను ఉరికూటి రాజు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు పి.వెంకటరెడ్డి, ఎంవి.ప్రసాదరావు, ఎన్.ఇందివర, టి.నూకరాజు, బలివాడ వెంకటరావు, కార్మికులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షునిగా పి.వెంకటరెడ్డి, అధ్యక్షులుగా టి.నూకరాజు, ప్రధాన కార్యదర్శిగా ఉరికూటి రాజు, కోశాధికారిగా ఎం.సూరిడుతో సహ 31 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్లను, నీటి సరఫరా కార్మికులను పర్మినెంట్ చేయాలని, మరణించిన, రిటైర్డ్ అయిన కార్మికులు స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని ఈ సందర్భంగా తీర్మానాలు చేశారు.

కామాక్షినగర్‌లో చేతి బోరుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఆరిలోవ

జివిఎంసి 13వ వార్డు పరిధి కామాక్షినగర్‌లో చేతి బోరుకు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ మంగళవారం శంకుస్థాపన చేశారు. కామాక్షినగర్‌లో మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దృష్టికి స్థానికులు తీసుకెళ్లడంతో వారు స్పందించి బోరు ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, ప్రసాద్, బ్రహ్మాజీ, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే గంటా

అగ్నిమాపక కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మధురవాడ : జివిఎంసి 8వ వార్డు పరిధి ఎండాడ సమీపంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యాన మంగళవారం అగ్నిమాపక కేంద్రానికి హోం మంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో సుమారు రూ.2.25 కోట్లతో అగ్ని మాపకేంద్రం పనులు చేపట్టినట్లు తెలిపారు. మరో రూ.ఐదు కోట్లుతో ఎక్విప్‌మెంట్ ఏర్పాటుచేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అర్హులైన వికలాంగులకు ఎట్టి పరిస్థితుల్లోనూ పెన్షన్లు తొలగించబోమని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పోలీసులు

ప్రజాశక్తి-గోపాలపట్నం : సింహాచలం పాత గోశాలవద్ద మంగళవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో 45 సంవత్సరాల మతి స్థిమితంలేని మహిళ బట్టలు లేకుండా తిరుగుతుందని గోపాలప్నటం పోలీసుస్టేషన్‌కు సమాచారం వచ్చింది. దీనిపై గోపాలపట్నం పోలీసుస్టేషన్ సిఐ ప్రభాకర్ స్పందించి హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణను, మహిళా కానిస్టేబుల్‌ను పంపించారు. మమత చారిటబుల్ ట్రస్టు సహకారంతో మతిస్థిమితం లేని మహిళకు చీరకట్టించి చినవాల్తేర్ కేర్ అండ్ మానసిక ఆసుపత్రికి తరలించారు.

గీతంలో విశాఖ సిటీ ఇన్నోవేషన్ క్లస్టర్ ప్రారంభం

ప్రజాశక్తి-మధురవాడ : విద్యాలయాలు, పరిశ్రమలు, ప్రభుత్వ విభాగాలు, పెట్టుబడిదారులను ఒకే వేదికపైకి తెచ్చి నూతన ఆవిష్కరణలను వ్యాపారాత్మకంగా మార్చడానికి అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ), సెయింట్ సంస్థ సంయుక్తంగా విశాఖలోని వివిధ విద్యాసంస్థలలో నెలకొల్పనున్న ఇన్నోవేషన్ క్లష్టర్‌ను మంగళవారం గీత డీమ్డ్ విశ్వవిద్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. త్వరలో నగరంలోని వివిధ విద్యాలయాలలో సహితం ఇన్నోవేషన్ క్లష్టర్‌లో భాగంగా ప్రత్యేక కేంద్రాలను నెలకొల్పనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో విశాఖ ఎంపీ, గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్ మాట్లాడుతూ, సంఖ్య కంటే నాణ్యతా ప్రమాణాలకు ఇన్నోవేషన్ కేంద్రాలు చిరునామా కావాలన్నారు. విశాఖ క్లష్టర్ రాష్ట్రానికే కాక దేశానికే ఆదర్శం కావాలన్నారు. జాతీయ స్థాయిలో ఎఐసిటిఇ నిర్ధేశించిన ప్రమాణాలను స్థానిక అవసరాలకు అనుగుణంగా అన్వయించుకుని విశాఖ ఇన్నోవేషన్ క్లష్టర్‌ను బలోపేతం చేయాలని సూచించారు. ఇన్నోవేషన్ క్లష్టర్ల నిర్వహణలో గీతం విశ్వవిద్యాలయం సహకారం అందిస్తుందన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ (ఎపిఐఎస్) సిఇఒ ఎమ్.సూర్యతేజ మాట్లాడుతూ, రాష్ట్రప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన ఆవిష్కరణ ఆంధ్ర కార్యక్రమానికి యువత నుంచి అనూహ్య స్పందన లభించిందని, 24 గంటలలో 1.67 లక్షల మంది రిజిస్ట్రర్ చేసుకోవడం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులకు ఎక్కిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి ఇంటి నుంచి ఒక ఆవిష్కరణను వెలుగులోకి తీసుకు రావాలని ప్రభుత్వం నిశ్చయంతో ఉందన్నారు. ఎఐసిటిఇ ఇన్నోవేషన్ కేంద్రం అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరక్టర్ దీపన్ కుమార్ సాహూ మట్లాడుతూ సాంకేతిక విద్యను అభ్యసించే విద్యార్థులు స్టార్టప్‌లలో పనిచేస్తున్నా, స్వయంగా స్టార్టప్‌లను ప్రారంభించినా వాటికి క్రెడిట్ ఇవ్వాలని, మొత్తం ఉత్తీర్ణత శాతంలో మార్కులు కలపాలని నిర్ణయించినట్లు తెలిపారు.

రాష్ట్రంలో ముఖ్యంగా విశాఖలో ఏర్పాటవుతున్న ఇన్నోవేషన్ క్లస్టర్లకు సెయింట్ అందించే సహకారం గురించి పి.సుధాకర్ వివరించారు. సిఎస్ఆర్ విభాగం డైరక్టర్ కృష్ణమోహనదేవి మాట్లాడుతూ, సమాజంపై ప్రభావం చూపే నూతన ఆవిష్కరణల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో భాగంగా గీతం వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) డిప్యూటీ డైరక్టర్ వికాస్ శ్రీవాత్సవ ఆధ్వర్యాన వివిధ సంస్థల ప్రతినిధులు, పరిశ్రమల, విద్యాసంస్థల నిపుణులతో కార్యక్రమాన్ని నిర్వహించారు.

గిడిజాలలో 'మీకు తెలుసా'

ప్రజాశక్తి- ఆనందపురం : చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న 'మీకు తెలుసా' కార్యక్రమాన్ని మంగళవారం ఆనందపురం మండలం గిడిజాలలో నిర్వహించారు. గిడిజాల హైస్కూల్ ప్రాంగణంలో గ్రామస్తులతో వైద్య సిబ్బంది సమావేశమయ్యారు. హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, సుఖవ్యాధులు, 2017 యాక్ట్, 1097 హెల్ప్‌లైన్ నంబర్ గురించి ప్రజలకు లింక్ వర్కర్స్ స్కీమ్ సిఎల్‌డబ్ల్యూ ఎం.జ్యోతి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్.అనసూయ, పి.లక్ష్మి, పాల్గొన్నారు.

శ్రమజీవులకాలనీలో తాగునీటికి అవస్థలు

ప్రజాశక్తి- ఆనందపురం: ఆనందపురం మండలం లోడగలవానిపాలెం పంచాయతీ పరిధిలోని భూలోక మాత ఆలయం సమీపంలో ఉన్న శ్రమజీవుల కాలనీ ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 30 కుటుంబాలు నివసిస్తున్న ఈ కాలనీలో ఒకే ఒక తాత్కాలిక కుళాయి మాత్రమే ఏర్పాటు చేశారు. తాగునీరు సరిగా అందకపోవడంతో కాలనీ వాసులు బోరు నీటినే వాడుతున్నారు. బోరు నీటిని వినియోగించడం వల్ల రోగాల భారిన పడుతున్నారు. వారు ఆసుపత్రులకు వెళ్తే శుద్ధి చేసిన క్లోరినేషన్ నీటిని తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

వేసవి కాలంలో బోర్లు ఎండిపోతే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు తాగునీరు అందించడానికి తక్షణమే కుళాయిలు ఏర్పాటు చేయాలని, కాలనీలోని రెండు వీధులకు ఇప్పటివరకు పక్కా రోడ్లు వేయలేదని, వెంటనే మంజూరుచేయాలని కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పెద్దేరు నుంచి 400 క్యూసెక్కుల నీరు విడుదల



ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో అల్పపీడన ప్రభావంతో సోమవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం పడడంతో పెద్దేరు జలాశయం గరిష్ట నీటి మట్టం 137.00మీ కాగా, ప్రస్తుతం జలాశయం నీటి మట్టం 136.65 మీ చేరి ప్రమాద స్థాయికి చేరుకుందని పర్యవేక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం జలాశయంలోకి వరద నీరు (ఇన్ఫ్లో) సుమారు 520 క్యూసెక్కులు నీరు వస్తుందన్నారు. స్పిల్వే గెట్ 3 ద్వారా 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేసినట్లు తెలిపారు. జలాశయం దిగువనున్న నదీ పరివాహక ప్రాంతం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.పరివాహక ప్రాంతాల రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు.

పరిశీలిస్తున్న అధికారులు

రైతు సేవా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి- నక్కపల్లి:యూరియా కొరత రానివ్వద్దని తహసిల్దార్ నరసింహామూర్తి, ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు వ్యవసాయ అధికారులకు సూచించారు. మండలంలో గొడిచెర్ల డొంకాడ గ్రామాల్లో రైతు సేవా కేంద్రాలను మంగళవారం సందర్శించారు. యూరియా నిల్వలను పరిశీలించారు. వ్యవసాయ పంటలకు సంబంధించి యూరియా కొరత లేకుండా చూడాలన్నారు. రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచుకుని, రైతులకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి- నక్కపల్లి:మండలంలో డొంకాడ రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. సర్పంచ్ చెందిన కొండలరావు, నాయకులు చేతుల మీదుగా రైతులకు యూరియా బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు 180 టన్నుల యూరియా రైతులకు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం 70 టన్నుల వరకు యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

పరిశీలిస్తున్న ఎంపిడిఒ

వాటర్ ట్యాంకుల్లో క్లోరినేషన్

ప్రజాశక్తి- నక్కపల్లి:మంచినీటి ట్యాంకుల్లో తప్పని సరిగా క్లోరినేషన్ చేయాలని ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు సూచించారు. మండలంలో వేంపాడు గ్రామంలో మంగళవారం పర్యటించారు. వాటర్ ట్యాంకును పరిశీలించి క్లోరినేషన్ చేయించారు. వర్షాలు కురుస్తున్నందువల్ల శానిటేషన్ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి కు సూచించారు. దోమలు వ్యాపించే అవకాశం ఉన్నందున ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.

మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తి చేయాలి

ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తున్న అజశర్మ తదితరులు

ప్రజాశక్తి - కోటవురట్ల : మాకవరపాలెంలో అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవన నిర్మాణాన్ని తక్షణం పూర్తి చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ డిమాండ్ చేశారు. అసంపూర్తిగా నిలిచిన భవన నిర్మాణాన్ని మంగళవారం వేదిక సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా అజశర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన మెడికల్ కాలేజీని అసంపూర్తిగా వదిలేయడం తగదన్నారు. మూడు స్లాబ్‌లు పూర్తయి దాదాపు సగం వరకు పనులు పూర్తి కావొచ్చాయని తెలిపారు. ఇటువంటి తరుణంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ వద్ద నుంచి నిర్మాణ సామాగ్రిని తరలించుకుపోవడం దారుణమన్నారు. ఏ ప్రాంత అభివృద్ధిలోనైనా ప్రధాన భూమిక పోషించేది విద్యేనని, దీని పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు. కాలేజీ నిర్మాణం పూర్తయితే చైనా, ఉక్రెయిన్, ఆఫ్రికా వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా ఉత్తరాంధ్ర విద్యార్థులకు వైద్య విద్య ఇక్కడే అందుబాటులోకి వస్తుందన్నారు. సమీప ప్రాంత ప్రజలకు, భూములు ఇచ్చిన రైతులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు.

గిరిజన ప్రాంత ప్రజలకు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అందుబాటులోకి వస్తుందన్నారు, నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలగానీ, మెడికల్ కాలేజీగానీ లేని విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీ నిర్మాణం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. స్పందించకుంటే సంతకాల ఉద్యమం చేపడతామన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ ఆదినారాయణ, వైఆర్‌సి.రంగరాజు, ఎం.శేషగిరిరావు, ఆర్.వరహాలు, త్రిమూర్తులు రెడ్డి, రఘు, కె.జోగి నాయుడు, అడిగర్ల రాజు, రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ రిప్స్‌కు ఆదర్శం మధు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి డి.పి దూబే వర్ధంతి నగరంలోని అఫీషియల్ కాలనీలో ఉన్న యూనియన్ ఆఫీసులో మంగళవారం జరిగింది. ముందుగా డిపి దుబే చిత్రపటానికి కె.కె చౌదరి, జిల్లా సహాయ కార్యదర్శి వర్మ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.వి.పి చంద్రమౌళి మాట్లాడుతూ డిపి దుబే ప్రధాన కార్యదర్శి పదవిని చేపట్టిన తర్వాత, కార్మికరంగంలో అనేక మార్పులు వచ్చాయని, ముఖ్యంగా గ్లోబలైజేషన్ ప్రక్రియ వచ్చి కార్మికవర్గానికి విపరీతమైన దోపిడీ జరిగి పలువురు ఉద్యోగాలు కోల్పోయారన్నారు. అయినప్పటికీ దుబే వంటి సమర్ధమైన నాయకుడు ఉండడంతో ఆ సమయంలో మెడికల్ రిప్రజెంటేటివ్‌లు ఎవరూ ఉద్యోగాలు కోల్పోలేదన్నారు. పలు కంపెనీలు బై లేటరల్ డిస్కషన్ ద్వారా మెడికల్ రిప్రజెంటేటర్స్‌కి మరిన్ని సౌకర్యాలు కల్పించగలిగారని, అతని ఆశయ సాధనకు ప్రతి ఏటా అతని వర్ధంతి రోజున పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలో జనరిక్ మందులపైన సెమినార్ నిర్వహించబోతున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శ్రీనివాసు పాల్గొన్నారు.

పారదర్శకంగా సంస్థాగత ఎన్నికలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టిడిపిలో అన్ని ఎన్నికలు పారదర్శకంగా ఉంటాయని టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళవారం టిడిపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ప్రయోజనాలకు, సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నవారిని ఎంపిక చేస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 పార్లమెంట్ అధ్యక్షులను నియమిస్తామని తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ టిడిపిలో వార్డు అధ్యక్షుడు నుంచి జాతీయ అధ్యక్షుడు వరకూ ఎంపిక పారదర్శకంగా జరుగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై జగన్ మొసలికన్నీరు కారుస్తున్నారన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి, విశాఖ ఎంపీ శ్రీ భరత్, ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవిరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటం

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శంకర్రావు పిలుపునిచ్చారు. ముఠా కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా మహాసభ అచ్యుతాపురం ఎస్‌కెఆర్ ఫంక్షన్ హాల్లో మంగళవారం జరిగింది. ముందుగా ఇటీవల మృతి చెందిన ముఠా కార్మికుడు పంచదారల అప్పుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం శంకర్రావు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ముఠా కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఠా కార్మికులకు స్థానిక పరిశ్రమలు ఉపాధి కల్పించాలన్నారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాల పక్కాగా అమలు చేయాలని కోరారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, వీటికి వ్యతిరేకంగా కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. నిర్వాసితులకు పరిశ్రమల్లో ఉపాధి కల్పించాలన్నారు. లాలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము, గనిశెట్టి సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ కే సోమునాయుడు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు కే.నానాజీ, కర్ణం వెంకట్రావు, కనకాల అప్పలరాజు, సిహెచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరరావు

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కశింకోట : వైసిపి అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మలసాల భరత్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక ఫంక్షన్ హాల్‌లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విశాఖ రోటరీ క్లబ్ వైద్యులు యువకుల నుండి రక్త సేకరించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ మాజీ విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ భరత్ కుమార్ లాంటి యువకులు పార్టీ లో చురుకుగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భరత్ తల్లిదండ్రులు మలసాల రమణరావు, ధనమ్మ, ఎంపీపీ కలగ లక్ష్మి గున్నయ్య నాయుడు, జెడ్‌పిటిసి సభ్యులు దంతులూరి శ్రీధర్ రాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీను, వైస్ ఎంపిపి నమ్మి మీణా గణేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

'మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం'

ప్రజాశక్తి-చోడవరం : కూటమి ప్రభుత్వ నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసిందని స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క డీఎస్సీ కూడా నోటిఫికేషన్ ఇవ్వకుండా కాలయాపన చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన డీఎస్సీ వ్యతిరేకంగా కోర్టులో వైసిపి 24 కేసులు వేసిందని తెలిపారు. చంద్రబాబు తమ 14 ఏళ్ల ముఖ్యమంత్రి కాలంలో 13 డీఎస్సీలు తీసి 1,80,000 మంది ఉపాధ్యాయులను నియమించినట్లు చెప్పారు. ప్రాథమిక విద్యలలో ప్రతి సబ్జెక్టుకు ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

జనసేన మెడికల్ కమిటీ సభ్యునిగా జ్యోతి కుమార్

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : జనసేన మెడికల్ కమిటీ సభ్యునిగా పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు లింగంపల్లి జ్యోతికుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మెడికల్ కమిటీ సభ్యుడిగా అవకాశం రావటానికి కారకులైన జనసేన డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ బొడ్డేపల్లి రఘుకు, పాయకరావుపేట జనసేన ఇన్‌చార్జ్ గెడ్డం బుజ్జికి కృతజ్ఞతలు తెలిపారు.

గంజాయి నిర్మూలనకు నిరంతర కృషి

డిఐజి గోపినాథ్ జెట్టి

మీడియాతో మాట్లాడుతున్న డిఐజి గోపినాథ్ జెట్టి

ప్రజాశక్తి-కశింకోట : రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నట్లు విశాఖ రేంజ్ డిఐజి గోపినాథ్ జెట్టి అన్నారు. కసింకోట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించి, వివిధ కేసులు సంబంధించిన అంశాలపై ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతేడాది 93 ఎకరాల్లో గంజాయి ధ్వంసం చేశామని, 1700 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ఎక్కువగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఈ కేసుల్లో ఉన్నారన్నారు. ప్రధాన చెక్ పోస్టులు వద్ద ప్రత్యేక నిఘా ఉంచినట్లు చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. కశింకోట, తాళ్ళపాలెం జంక్షన్‌లో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, సిగ్నల్ లైట్ వేయడం కోసం ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. డ్రోన్ కెమెరాతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. మొదటి సారి దొరికిన వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెప్పారు. జిల్లా ఎస్పీ తూహున్ సిన్హా డిఎస్‌పి ఎం.శ్రావణి, కశింకోట సీఐ అల్లు స్వామినాయుడు, ఎస్ఐలు లక్ష్మణరావు, మనోజ్ కుమార్, అనకాపల్లి సర్కిల్ సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్దకు దారి ఇచ్చేందుకు అంగీకారం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్‌కు వెళ్ళకుండా దారి ఇచ్చేందుకు పెద్దలు అంగీకరించారు. వీటికి దారి లేకుండా గొర్రెలు పెంపకానికి కంచె వేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందడంతో మంగళవారం కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు ఉగ్గిన పాలెం గ్రామం పెద్దలతో మాట్లాడి, అంబేద్కర్ విగ్రహం, కమ్యూనిటీ హాల్ చుట్టూ ఉన్న కంచెను తీయడానికి, కమ్యూనిటీ హాలు, అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్ళుటకు దారి ఇవ్వడానికి గ్రామ పెద్దలు అంగీకరించారు.

వినాయక చవితి వ్యాపారానికి వర్షం దెబ్బ

తెరిపివ్వడంతో కొన్నిచోట్ల మార్కెట్‌కు కళ

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : వినాయక చవితి ముందు రోజు అనకాపల్లి పట్టణం సాధారణంగా కళకళలాడుతుంది. ప్రతి వీధీ, ప్రతి రోడ్డూ వినాయక విగ్రహాలు, పూజా సామగ్రి, అలంకరణ వస్తువులతో నిండిపోతుంది. చిన్న వ్యాపారులు ఈ ఒక్కరోజే అధిక ఆదాయం ఆర్జిస్తారు. కానీ ఈ ఏడాది వర్షం వారి వ్యాపారాన్ని దెబ్బ కొట్టింది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో రోడ్లు బురదమయమయ్యాయి. రాకపోకలు కష్టసాధ్యమైంది. వర్షం కారణంగా భక్తులు బయటకు రావడం తగ్గిపోవడంతో వ్యాపారం మందగించింది. వినాయక చవితి సమయంలో ఎక్కువగా అమ్ముడు పోయే పూలు, ఆకులు, మట్టి విగ్రహాలు, అలంకరణ వస్తువులు మిగిలిపోయాయి. ఈ రోజు కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూసే వ్యాపారులు ఉంటారు. కానీ వర్షం కారణంగా అమ్మకాలు తగ్గిపోయాయి. ఈ వర్షం తమకు పెద్ద నష్టం తెచ్చిందని ఒక చిన్న వ్యాపారి వేదన వ్యక్తం చేశాడు. వర్షం తగ్గితే భక్తులు పెద్దఎత్తున కొనుగోళ్లకు వస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా పండగ ముందు రోజు కిక్కిరిసే వీధులు ఈ సారి వర్షంతో నిశ్శబ్దంగా మారాయి.

దేవరాపల్లి మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్న దృశ్యం

దేవరాపల్లి : ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షంతో సాయంత్రం వరకు దేవరాపల్లిలో వినాయక బొమ్మల వ్యాపారం వెలవెలబోయింది. వర్షం కారణంగా కొనుగోలుదారులు వినాయక చవితికి వస్తువులు కొనడానికి బయటకు వచ్చేందుకు ఇబ్బంది పడ్డారు. దీంతో వ్యాపారుల్లో నిరుత్సాహం కనిపించారు. అయితే సాయంత్రం సమయానికి వర్షం ఆగిపోవడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు దేవరాపల్లి మార్కెట్‌కి వచ్చారు. కలువ పువ్వులు, బిల్వపత్రాలు, పండ్లు, కొబ్బరికాయలు, అలంకరణ సామగ్రి, గణపతి విగ్రహాలు ఇలా అన్ని రకాల వస్తువులను కొనుగోలు చేయడానికి జనాలు పోటెత్తారు. ఒక్కసారిగా దుకాణాల ముందు రద్దీ పెరిగి వ్యాపారులు జోరుగా సాగాయి. వినాయక మండపాల ఏర్పాటు కోసం యువకులు ప్రత్యేకంగా అలంకరణలు సిద్ధం చేస్తున్నారు. దీంతో పూలు, పత్రులు, పండ్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది.

బుచ్చయ్యపేట : మండలంలోని వడ్డాది, బుచ్చయ్యపేట, సీతయ్యపేట తదితర గ్రామాల్లో వినాయక విగ్రహాల అమ్మకాలకు వ్యాపారులు దుకాణాలను ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో ఉపయోగించే పలు రకాల పత్రలకు డిమాండ్ ఏర్పడింది.

అచ్యుతాపురం : అచ్చుతాపురం జంక్షన్‌లో వినాయకుని ప్రతిమలు, పూజా సామాగ్రి, పండ్లు కొనుగోలుదారులతో జంక్షన్ రద్దీగా మారింది. హరిపాలెం చౌడపల్లి గ్రామాల వద్ద తయారు చేసిన భారీ విగ్రహాలను క్రేన్ల సహాయంతో వాహనాలపై ఎక్కించి దూరప్రాంతాలకు తరలించారు. దీంతో అనకాపల్లి -అచ్యుతాపురం రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది.

వీడిన మహిళ హత్య కేసు మిస్టరీ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఇటీవల గుర్తు తెలియని మహిళ హత్య కేసుకు సంబంధించి మిస్టరీ వీడిందని ఎస్పి తుహిన్ సిన్హా పేర్కొన్నారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాంకేతిక విశ్లేషణ, గ్రౌండ్ లెవెల్‌లో దర్యాప్తు చేపట్టడం ద్వారా నిందితులను పట్టుకున్నట్టు తెలిపారు. కేసు వివరాలను తెలియజేస్తూ... కూర్మన్నపాలెం రాజీవ్ నగర్‌కు చెందిన బంకిల సంతు భర్త ఖతర్లో ఉన్నారు. వారు ఇరువురు మధ్య గొడవల వల్ల దూరంగా ఉండడంతో పాటు ఆస్తి విషయంలో తన మరిది మురళీధర్, తమ కుమార్తెలు అనూష, మైనర్ కుమార్తెతో తరచూ గొడవలు పడుతూ ఉండేది. కుమార్తెలు తన తల్లి సెల్ఫోన్లో అశ్లీల ఫోటోలు, అక్రమ కాల్ రికార్డింగ్‌లు చూసి తీవ్రంగా కలత చెందారు. ఈ విషయాన్ని తమ బాబాయ్ మురళీధర్‌కు చెప్పారు. దీంతో ముగ్గురు కలసి సంతును హత్య చేసేందుకు కుట్ర పన్ని, ఈనెల 13న అర్ధరాత్రి హత్య చేసి, శవాన్ని స్విఫ్ట్ డిజైర్ కారులో బాటజంగాలపాలెం వద్ద దట్టమైన చెట్ల మధ్యకు తీసుకువెళ్లి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ క్రమంలో పోలీసులు తమదైన బాణీలో దర్యాప్తు నిర్వహించి నిందితులను పట్టుకున్నట్టు తెలిపారు. ఈ కేసును చేధించిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఓటరు జాబితాపై అభ్యంతరాలుంటే తెలపండి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఓటరు జాబితాలో మార్పులు చేర్పులపై అభ్యంతరాలు, పొరపాట్లు ఉంటే తెలియజేయాలని జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యన్నారాయణరావు రాజకీయ పార్టీల నేతలను కోరారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసాంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యంతోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు కొత్తగా ఓటరు నమోదు, ఓటురు తొలగింపు, ఓటరు ఐడి కార్డు సవరణల కోసం 1354 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 820 దరఖాస్తులు పరిష్కరించామని, 534 దరఖాస్తులు పరిశీనలలో ఉన్నాయని చెప్పారు. పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. సమావేశంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్‌విఎస్ వాసు నాయుడు, ఉప తహసీల్దార్ ముజీబ్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (టిడిపి), కె.హరినాధబాబు (ఆప్), జి.గున్నబాబు(కాంగ్రెస్), పి.దుర్గారావు, గంటా సూరిబాబు (బిఎస్పీ) పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కశింకోట : ఎపి రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడలో జరిగిన రెండో రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీలలో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. 4వ తరగతి చదువుతున్న పి.మేకిజహన్ అండర్ 10 కేటగిరిలో రజత పతకం, 7వ తరగతి విద్యార్థి డి.జోషిత్ అండర్ 12 కేటగిరిలో రోడ్ 3, రింక్ 5, 6లో బంగారు పతకాన్ని, రెండు రజత పతకాలు కైవసం చేసుకుంది. ఈ మేరకు పాఠశాలలో మంగళవారం స్కూల్ కరస్పాండెంట్ బత్తుల అనురాధ విజేతలను, కోచ్ కె.రవిని అభినందించారు.

జీవన ఎరువులు వినియోగించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల : తక్కువ పెట్టుబడితో జీవన ఎరువులు వినియోగించుకోవాలని మండల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కే ఉమాప్రసాద్ అన్నారు. మండలంలోని తంగేడు గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.సరోజినీ ఆధ్వర్యంలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. 500 మిల్లీలీటర్ల లిక్విడ్ బాటిల్, 80 నుంచి 100 కిలోల బాగా చివికిన పశువుల ఎరువును కలిపి నీడ ఉన్నచోట 10 నుంచి 15 రోజులు ఉంచి పొలం వేసిన పది నుంచి 15 రోజులు తరువాత వేస్తే దిగుబడి పెరుగుతుందని చెప్పారు. ఏఈఓ మధు, సౌజన్య, గంగబాబు పాల్గొన్నారు.

రాజేష్‌కు సిఎలో పట్టా

ప్రజాశక్తి-పాయకరావుపేట : మండలంలోని పాల్తేరు గ్రామానికి చెందిన మత్స్యకార యువకుడు కోడా రాజేష్ ఇటీవల చార్టడ్ అకౌంట్స్ ఫైనల్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణత సాధించడంతో న్యూఢిల్లీలోని 'ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ చార్టడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి పట్టా పొందారు. రాజేష్‌కు తల్లి చంటి, తండ్రి బాబ్జి, తమ్ముడు భాస్కర్, మేనమామలు సతీష్, రామకృష్ణ, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

యూరియా కోసం పడిగాపులు

- వర్షాన్ని సైతం లెక్క చేయకుండా రైతు సేవా కేంద్రాల వద్ద క్యూ
- ఆర్‌వై.అగ్రహారంలో తొక్కిసలాట

ఆర్‌వై.అగ్రహారంలో వర్షంలో బారులు తీరిన రైతులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఒకపక్క బోరున వర్షం.. మరోపక్క యూరియా కోసం రైతు సేవా కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు... మండలంలో పలు రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం కనిపించిన దృశ్యాలు ఇవి. యూరియా కోసం వారం రోజుల నుండి రైతులకు కంటిమీద కునుకు లేదు. అదును పోతుందన్న ఆందోళన వారిలో నెలకొంది.

మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల వద్ద మంగళవారం రైతులు యూరియా కోసం బారులు తీరారు. ఆర్‌వై అగ్రహారం రైతు సేవా కేంద్రం వద్ద రైతులు వాగ్వివాదానికి దిగడమే కాకుండా కొంతసేపు తొక్కిసలాట కూడా జరిగింది. ఆర్‌వై అగ్రహారం సచివాలయం పరిధిలో ఆర్‌వై అగ్రహారం, ఉగ్గినవలస, పోతన వలసతో పాటు వారాడ పంచాయతీకి చెందిన యడ్లవానిపాలెం, చిరికివానిపాలెం రైతులకు 250 యూరియా బస్తాలు శుక్రవారం రావడంతో రైతులు శనివారం ఉదయాన్నే క్యూ కట్టారు. గంటల తరబడి క్యూలైన్‌లో వేచియున్నారు. అయితే కంపెనీ వాళ్ళు స్టాక్ ఆన్లైన్ చేయకపోవడంతో ఆ రోజు పంపిణీ జరగలేదు. ఆదివారం సెలవు కావడం, సోమవారం ఇస్తారని ఆత్రుతతో వందల మంది రైతులు ఎదురుచూపులు చూసి వెనుతిరి వెళ్లిపోయారు. మండల వ్యాప్తంగా అన్ని కేంద్రాల వద్ద మంగళవారం యూరియా ఇస్తారని సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 5 గంటల నుంచి ఒక్క బస్తా యూరియా కోసం ఆధార్, పాస్ బుక్, రేషన్ కార్డు , పలు రకాల ఆధారాలతో లైన్‌లో ఉండి పడి గాపులు కాశారు. ఉదయం నుంచి వర్షం పడటంతో వర్షాన్ని కూడా లెక్కచేయకుండా యూరియా కోసం అన్నదాతలు ఆర్‌వై.అగ్రహారం రైతు సేవా కేంద్రం వద్ద బారులు తీరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై ఇప్పటికే చాలా రోజులైనా, యూరియా ఇప్పటివరకు రాకపోవడంతో వచ్చిన అరకొర యూరియా కోసం రైతన్నలు వాగ్వాదానికి దిగారు. ఒక పాసు పుస్తకానికి ఒక యూరియా బస్తా కూడా అందకపోవడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

ఇంతవరకు మండలానికి 427 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా జరిగిందని ప్రస్తుతం మండలంలో 84 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల స్థాయి అధికారులు చెబుతున్నారు. 84 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో రైతులకు అందుతుందా లేక రైతు భరోసా కేంద్రాల నుంచి పక్కదోవ పడుతుందా అని రైతులు ఆవేదన చెందుతున్నారు.

ఘనంగా మదర్ థెరిసా జయంతి

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది హైస్కూల్‌లో అతిథి దేవోభవ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మదర్ థెరిసా 115వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి పూలమాలవేసి పిల్లలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఇందులో పాల్గొన్న స్టేట్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్యబాబు చేతుల మీదుగా పేద విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ చేశారు. సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధినేత ఆరిపాక కామేశ్వరరావు, పాల్గొన్నారు.

కోటవురట్ల : మదర్ థెరిసా సేవా సంఘం అధ్యక్షులు పెంట గోపీనాథ్ ఆధ్వర్యాన రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అనంతరం థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కోటవురట్ల సర్పంచ్ అనిల్ కుమార్, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: నవ్య లయన్స్ క్లబ్బు ఆధ్వర్యంలో మదర్ థెరిసా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కర్రీ రాంగోపాల్, క్లబ్బు సెక్రటరీ విజయ్ కుమార్, చింతకాయల సన్యాసి పాత్రుడు, గొలుసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

చీడికాడ: చీడికాడలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు రావాడ దేముడు నాయుడు ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. మదర్ తెరిసా కలకత్తా నగరంలో మురికివాడలో పిల్లలకు ఎన్నో సేవలు చేశారని మాదిగ ఉద్యోగుల సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మోర్త శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కనితి దేవుడమ్మ, పెదపూడి మహాలక్ష్మి, రావాడ పైడయ్య, వేపచెద సింహాచలం, రావాడ సన్యాసిరావు, కనితి జాగారావు పాల్గొన్నారు.

ఆనందపురం : ఆనందపురం మండలం వేములవలస ఎస్‌సి, బిసి కాలనీలో లీడర్ సొసైటీ ఆధ్వర్యాన మదర్ థెరిసా జయంతిని ఘనంగా నిర్వహించారు. మదర్‌థెరిసా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి వైద్యసేవలందించారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా డాక్టర్ బి.అలేఖ్య హాజరై మాట్లాడుతూ, మదర్ థెరిసా సేవలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోన శంకర్, జంగం జోషి, ఉంగరాల ఈశ్వర్, కనకారావు, కోటేశ్వరరావు, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

మేము సైతం సేవా సొసైటీ 12వ వార్షికోత్సవం, మదర్‌థెరిసా జయంతిని నిర్వహించారు. మదర్ థెరిసా చిత్రపటానికి సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకట అప్పారావు, ఉపాధ్యక్షులు అక్కిరెడ్డి పెంటయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేము సైతం వ్యవస్థాపక అధ్యక్షుడు అక్కిరెడ్డి దేముడుబాబు, సెక్రటరీ మూలపర్తి శ్రీనివాసరావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

లెక్చరర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-పరవాడ : పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై లైంగిక వేధింపులకు పాల్పడిన సైన్స్ కెమిస్ట్రీ లెక్చరర్ జి.శ్రీధర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పరవాడ పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లికార్జునరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. నిందితునిపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరారు. దీని ముందు కళాశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సంఘటనపై విద్యార్థులంతా భయం, ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కళాశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం, మండల అధ్యక్షురాలు మన్యాల బంగారమ్మ, సెక్రటరీ తుంపాల అన్నపూర్ణ, హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

చట్టపరమైనచర్యలు తీసుకోవాలి

పరవాడ : స్థానిక జూనియర్ కళాశాలలో ఓ విద్యార్థినిపై అసభ్యకరంగా ప్రవర్తించిన లెక్చరర్‌ను వెంటనే సస్పెండ్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే.కృష్ణం నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కూతురు వయసు ఉన్న విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గు చేటన్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి, ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొండ్రపు ఉమామహేశ్వరి, మాసవరపు అప్పారావు, మాసవరపు వెంకీనాయుడు పాల్గొన్నారు.

గాలి భీమవరంలో ఆగని గ్రావెల్ దందా

గాలి భీమవరం ములగల కొండ వద్ద గ్రావెల్ తవ్వకాలు చేసిన దృశ్యం

- ములగలకొండ వద్ద అర్ధరాత్రి తవ్వకాలు
- చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు
- పట్టించుకోని రెవెన్యూ, పోలీసు యంత్రాంగం

ప్రజాశక్తి-సబ్బవరం

మండలంలోని గాలి భీమవరం వద్ద గ్రావెల్ అక్రమ తవ్వకాలు ఆగలేదు. గ్రావెల్ మాఫియా ఇక్కడి ములగలకొండలో అక్రమంగా గ్రావెల్ క్వారీలను నిర్వహిస్తూ యథేచ్ఛంగా డంపర్‌ల ద్వారా తరలిస్తుంది. దీనిపై మైనింగ్ అధికారులుగాని, రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

గాలి భీమవరం రెవెన్యూ పరిధి సర్వే నెంబర్ 134లో ములగల కొండ ఉంది. ఈ ములగల కొండలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఆర్‌సి ప్లాట్లు కూడా గత ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఆర్‌సి ప్లాట్లు డి-బ్లాక్‌ను అనుకొని గ్రావెల్ అక్రమ క్వారీని గత ప్రభుత్వ సమయంలోనే గ్రావెల్ మాఫియా నిర్వహిస్తూ వచ్చింది. అయితే ప్రభుత్వాలు మారినా ఈ గ్రావెల్ మాఫియా అడ్డూ అదుపు లేకుండా అర్ధరాత్రి 11.30 నుండి వేకువజామున 5గంటల వరకు అక్రమంగా గ్రావెల్‌ను తవ్వి డంపర్ల ద్వారా గాజువాక, అగనంపూడి, పరవాడ వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఒక డంపర్ లోడు రూ.10వేలు నుండి రూ.12వేలు పలుకుతోంది. విశాఖను ఆనుకొని సబ్బవరం మండలం ఉండడంతో విశాఖలో భవన నిర్మాణాలకు గాని, పరిశ్రమలకు గాని గ్రావెల్ అవసరం అయినందువలన సబ్బవరం ప్రాంతంలో ఉన్న కొండల నుండి ఈ గ్రావెల్‌ను గ్రావెల్ మాఫియా అక్రమ తరలిస్తుంది. గ్రావెల్ మాఫియా జేబులు నింపుకుంటూ ప్రభుత్వ అదాయానికి భారీగా గండి కొడుతుంది. ఈ గ్రావెల్ మాఫియాను ఆపేందుకు మైనింగ్ అధికారులు ఉన్నారా? లేరా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రెవెన్యూ, పోలీసు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో కంచే చేను మేసే రీతిలో గ్రావెల్ మాఫియా వారి ఆటలు సాగుతున్నాయని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేస్తే పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని ఒక గంట వారిని బెదిరించి నిలిపివేసి వెళ్తున్నారు. తర్వాత అధికారులు జేబులు నింపుకొని గ్రావెల్ మాఫియాకు సహకరిస్తున్నట్లు కూడా గ్రామంలో ఆరోపణలు వినిపిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావస్తున్నా గత ప్రభుత్వంలో మాదిరిగానే గ్రావెల్ మాఫియా వారు గ్రావెల్‌ను అక్రమ తవ్వకాలు చేయడం పట్ల గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామస్థాయిలో వైసిపి ముఠా, కూటమికి చెందిన ముఠా ఏకమై ఈ గ్రావెల్ దందా ప్రస్తుతం సాగిస్తున్నారన్న ఆరోపణలు కూడా ప్రజల నుండి వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు దర్యాప్తు చేసి గ్రావెల్ ముఠాను పట్టుకొని తగిన బుద్ధి చెప్పాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకొని అక్రమ గ్రావెల్ తరలింపులకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. లేకుంటే గ్రామస్తులు ఏకమై గ్రావెల్ ముఠాను అడ్డుకొని మాఫియాకు తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

ఇవిఎం గోదాముల తనిఖీ

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్స్ (ఇవిఎం) త్రైమాసిక తనిఖీలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్‌పి కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి వై.సత్యనారాయణ రావు తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల ఉన్న ఈవిఎంలను, అగ్నిమాపక పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్‌విఎస్ వాసు నాయుడు, అనకాపల్లి ఫైర్ ఆఫీసర్ పి.నాగేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (టిడిపి), కె.హరినాధబాబు (ఆప్), జి.గున్నబాబు(కాంగ్రెస్), పి.దుర్గారావు, గంటా సూరిబాబు (బిఎస్పీ), ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

క్వారీ వివాదంపై స్పందించరా!

అధికారులు, కూటమి నేతల తీరుపై దళిత రైతుల ఆగ్రహం - 35 రోజులుగా కొనసాగుతున్న నిరసనలు

ప్రజాశక్తి-కోటవురట్ల : మాకవరపాలెం మండలంలో జి కోడూరు వద్ద కొండ పోరంబోకు స్థలం సర్వే నెంబరు 332లో 24 హెక్టార్లలో కంకర క్వారీ నిర్వహణ పట్ల సమీప ప్రాంతంలో రైతులు, దళితులు తీవ్ర ఆందోళన చెందుతూ దీక్ష చేస్తున్నా అధికారులు, నేతలు పట్టించుకోకపోవడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. 35 రోజులుగా నర్సీపట్నం డివిజన్ కేంద్రంలో ఆందోళనలు, వినూత్నంగా నిరసనలు చేస్తున్నా ఏ ఒక్క అధికారిగానీ, అధికార పార్టీ నాయకులు గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రతిపక్ష కాంగ్రెస్, సిపిఎం, బిఎస్‌పి, ఇతర పార్టీల నాయకులు రైతుల ఆవేదనకు సంఘీభావం తెలిపి, నిరసనల్లో పాల్గొన్నారు, అయినా అధికార పార్టీ నాయకులు ఎవరూ పట్టించుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీక్షలు చేస్తున్న దళితులు, రైతులు (ఫైల్ ఫోటో)

ఆందోళన ఎందుకు ?

'1983 నుంచి 63 ఎకరాల భూమిలో సరుగుడు, జీడి తోటలు వేసుకుని జీవిస్తున్నాం. క్వారీ అనుమతులు నిబంధనలకు విరుద్ధంగా ఉండడంతో 2022లో రద్దు చేశారు, తిరిగి ప్రస్తుత నిర్వాహకులు అప్పీల్‌కు వెళ్లి ప్రభుత్వానికి నామమాత్రం ఫీజులు చెల్లించి అనుమతులు పొందారు. ఏ ఒక్క అధికారీ మా వద్ద నుంచి ఎటువంటి అభిప్రాయమూ తీసుకోలేదు. తిరిగి అనుమతులు మంజూరు చేయడం బాధాకరమైన విషయం, క్వారీకి అనుమతులు ఇవ్వడం వల్ల మా భూముల్లోని జీడి తోటలో పూత, కాపు లేకుండా పంట దిగుబడి పడిపోతోంది. మొక్కలపై కొండరాళ్లు వచ్చి పడి చనిపోతున్నాయి. పశువులు బెదురుతున్నాయి. మేత కూడా సక్రమంగా మేయకపోవడంతో పాల దిగుబడి తగ్గుతోంది. బోరుబావులు బాంబుల వైబ్రేషన్‌కు మూసుకు పోతు న్నాయి. క్వారీ వల్ల కలుగుతున్న దుమ్మూధూళి, శబ్ద కాలుష్యంతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. 35 రోజులుగా నిద్రాహారాలు మాని ధర్నా నిర్వహిస్తున్నాం. అధికార పార్టీ నాయకులుగానీ, అధికారులుగానీ ఎవ్వరూ పట్టించుకోవడం లేదు' అని ఆందోళనకారులు చెబుతున్నారు.

మైన్స్ ఎడి ఏమంటున్నారంటే..

ఈ క్వారీపై నర్సీపట్నం మైన్స్ ఎడి శివాజీ స్పందిస్తూ గణపతిరాజు ఇన్ఫ్రా కంపెనీ 2018 నుండి 2028 వరకు క్వారీ లీజుకు తీసుకుందని, గతంలో ఈ క్వారీని ఆర్‌ఎస్ నాగ వెంకట సూర్యనారాయణ రాజు నిర్వహించేవారని, ప్రస్తుతం జి.బంగార్రాజు పేరుతో గణపతిరాజు ఇన్ఫ్రా లిమిటెడ్ నిర్వహిస్తోందని అన్నారు. ఈ క్వారీకి ఇసి, సిఎఫ్‌ఒ, సిఎఫ్‌ఇ, వంటి పర్యావరణ, ఇతరత్రా అన్ని అనుమతులు ఉన్నాయన్నారు. ఇంతవరకు ఈ క్వారీ నుండి సీనరేజ్ రూ.2.90 కోట్లు వరకు ప్రభుత్వానికి చెల్లించినట్లు తెలిపారు.

సమస్యను పరిష్కరించాలి

సమస్య ఏడైనాప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. నర్సీపట్నం ఆర్‌డిఒగానీ, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులుగానీ చొరవ చూపి సమస్యను పరిష్కరించాలి.

- బొంతు రమణ, కాంగ్రెస్ నాయకులు

అసలే మలుపులు ..ఆపై తుప్పలు

పొంచి ఉన్న ప్రమాదం!

బిక్కుబిక్కుమంటూ వాహన రాకపోకలు

మలుపులతో ఉన్న రహదారి

ప్రజాశక్తి- కోటవురట్ల : మండలంలో ప్రధాన రహదారిని అనుకొని ఇరువైపులా తుప్పలు విపరీతంగా పెరిగిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు, గొట్టువాడ నుంచి ఇందేసమ్మ వాకకు వెళ్లే రహదారికీ మలుపులు ఎక్కువగా ఉన్నాయి. దానికి తోడు ఇరువైపల నుంచి తుప్పలు విపరీతంగా పెరిగిపోవడంతో రాత్రి సమయంలో రహదారి సక్రమంగా కనిపించడం లేదు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేని పరిస్థితుల్లో కొన్ని సందర్భాలలో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటూ ఉన్నాయి, అధికారులు తుప్పలు తొలగించే ప్రయత్నం చేయాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

పలు అంశాలపై విద్యార్థినులకు అవగాహన

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని నరసాపురం కేజీబీవీ స్కూల్లో గల కిశోర్ బాలికలకు పలు అంశాలపై మంగళవారం ఐసిడిఎస్ జిల్లా పథక సంచాలకులు ఎన్.సూర్యలక్ష్మి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు వలన జరిగే అనర్థాలు, రక్తహీనత అధిగమించడానికి తీసుకోవలసిన పోషకాహారం, మానవ అక్రమ రవాణా, పోషకాహారం, మత్తు పదార్థాల వినియోగం, పోక్సో యాక్ట్ గురించి వివరించారు. ప్రతి 15 నుంచి 20 మంది పిల్లలతో గ్రూపులు ఏర్పాటు చేసి వారికి ప్రతి 15 రోజులకు ఒకసారి మీటింగ్ నిర్వహించి పైన విషయాల గురించి అవగాహన కల్పించాలని కేజీబీవీ ప్రిన్సిపాల్‌ను రావికమతం సిడిపిఓను ఆదేశించారు. కెజిబివిలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీనికి ముందు ఆమె వెంకన్నపాలెం, నరసాపురం అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వి.మంగతాయారి, ఏసీడీపీఓ ఎస్.పుష్పాదేవి, సూపర్వైజర్లు, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ అభ్యర్థులు వైద్య పరీక్షలకు హాజరు కావాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : సివిల్, ఏపీఎస్పీ ఉద్యోగాలకు ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులు వైద్య పరీక్షల నిమిత్తం ఈ కింది సూచించిన షెడ్యూల్ ప్రకారం హాజరు కావలని ఎస్పీ తుహిన్ సిన్హా మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 28న ఉదయం 7 గంటలకు విశాఖపట్నం, కైలాసగిరి, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు హాల్ టికెట్ నెంబర్ 4001020 నుండి 4152205 గల అభ్యర్థులు, 29న హాల్ టికెట్ నెంబర్ 4152904 నుండి 4275272 గల అభ్యర్థులు, 30న హాల్ టికెట్ నెంబర్ 4276418 నుండి 4507457 గల అభ్యర్థులు, సెప్టెంబర్ 1న ఎవరైనా అభ్యర్థులు అనివార్య కారణాల వలన షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలకు హాజరుకాలేని వారు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

ప్రజాశక్తి-కశింకోట : వరి సాగు, నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.మోహన్‌రావు అన్నారు. మండలంలోని కశింకోట, వెదురుపర్తి గ్రామాల్లో వరి వుడుపులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉడుపులు సమయంలో వరినారు చిగుళ్ళు చించడం వలన పంటకు మేలు జరుగుతుందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ సలహాలు, సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వప్న, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో సర్వేపల్లి విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని అయితంపూడి యుపి స్కూల్‌లో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అయితంపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల కృష్ణమూర్తి ఇటీవలే మరణించాడు. కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఆయనతో పాటు చదువుకున్న పలువురు స్నేహితులు ఆయన గుర్తుగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తానాంలో గుంపుగా ఉన్న వీధి కుక్కలు

తానాంలో వీధి కుక్కల స్వైర విహారం

- భయాందోళనలో స్థానికులు

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని తానాం గ్రామంలో వీధి కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉదయం పాఠశాలలకు వెళ్లే పిల్లలు, మార్కెట్‌కు వెళ్లే మహిళలు, వ్యాయామానికి బయలుదేరే వృద్ధులు భయం గుప్పెట్లో కొట్టుమిట్టాడుతున్నారు. మోటార్ సైకిళ్లపై వెళ్తున్న వారిని, సైకిల్ తొక్కుతున్న విద్యార్థులను వీధి కుక్కలు వెంటాడిన సంఘటనలు రెండుమూడు చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పెద్ద ప్రమాదాల నుండి తప్పించుకున్నా, ఎప్పుడైనా ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒకసారి పంచాయతీ ఆధ్వర్యంలో కుక్కల నియంత్రణ చర్యలు చేపట్టినా, ఆ తరువాత వదిలేయడంతో మళ్లీ వీధి కుక్కల సంఖ్య పెరిగిపోయింది. పగలు, రాత్రి కూడా వీధులలో నడవడం అసాధ్యమయ్యేలా మారిందని వాపోతున్నారు. తక్షణమే పంచాయతీ, వెటర్నరీ శాఖ స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇంకెన్నాళ్లీ రవాణా కష్టాలు?

- **భారీ వర్షాలకు కొట్టుకుపోయిన విజయరామరాజుపేట కాజ్‌వే**
- **వడ్డాది డైవర్షన్ బ్రిడ్జి శిథిలం**
- **శాశ్వత వంతెనల నిర్మాణంపై పట్టించుకోని పాలకులు**

ప్రజాశక్తి-వడ్డాది

చోడవరం నుండి వడ్డాది మీదుగా ఇటు మాడుగుల, పాడేరు, అటు నర్సీపట్నం రాకపోకలు సాగించే వారి కష్టాలు వర్ణాతీతం. గతంలో విజయరామరాజు పేట బ్రిడ్జి, వడ్డాది బ్రిడ్జి కూలిపోగా, తాత్కాలిక రాకపోకలకు విజయరామరాజుపేట వద్ద కాజ్‌వే, వడ్డాది వద్ద డైవర్షన్ బ్రిడ్జి ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు విజయరామరాజుపేట కాజ్‌వే కొట్టుకుపోవడంతో ఈ మార్గంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాజ్వే కొట్టుకుపోవడంతో చోడవరం-వడ్డాది మధ్య రాకపోకలు స్తంభించాయి. ముఖ్యంగా విజయరామరాజుపేట గ్రామస్తులు ఒక కిలోమీటర్ దూరం ఉండే వడ్డాది కూడలికి రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. నీ ముక్కు ఎక్కడ ఉంది అంటే చుట్టూ తిప్పి చూపించినట్లుగా ఉంది వీరి పరిస్థితి. మంగళాపురం, ఒంటర్లపాలెం, ముకుందపురం మీదుగా చుట్టూ పది కిలోమీటర్లు తిరిగి వడ్డాది రావాల్సి వస్తుందని విజయరామరాజుపేట గ్రామస్తులు వాపోతున్నారు. ఏ అవసరం వచ్చినా విజయరామరాజుపేట గ్రామస్తులు వడ్డాది జంక్షన్‌కి రావాల్సిందే.

అదేవిధంగా వడ్డాది వద్ద పెద్దేరు డైవర్షన్ వంతెన వరద ఉధృతికి శిథిలమైంది. ఈ బ్రిడ్జికి కూడా మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే పాత వంతెన శిథిలమైంది. వడ్డాది, విజయరామరాజు పేటల వద్ద శాశ్వత వంతెనలు కట్టకపోతే వర్షాలు కురిసినప్పుడల్లా ప్రజలకు రవాణా కష్టాలు తప్పడం లేదు. వంతెనలు శిథిలమై నాలుగైదు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిర్లక్ష్యం కారణంగా రోడ్లు, వంతెనలు నిర్మాణం చేపట్టలేదు. కూటమి ప్రభుత్వంలో కూడా అదే నిర్లక్ష్యం కొనసాగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చి సుమారు 15 నెలలు కావస్తున్నా బిఎన్ రోడ్డు, వంతెనల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రజలకి రవాణా కష్టాలు యధాతథంగా కొనసాగుతున్నాయి. బిఎన్ రోడ్డులో రవాణా కష్టాలు ఇంకెన్నాళ్లు? అని ప్రజలు పాలకులను ప్రశ్నిస్తున్నారు.

శిథిలమైన వడ్డాది వద్ద పెద్దేరుపై ఉన్న డైవర్షన్ బ్రిడ్జి

విజయరామరాజు పేట కాజ్‌వే కొట్టుకుపోయిన దృశ్యం

చినుకు పడితే చెరువే!

- ★ మండల పరిషత్ వద్ద రహదారి దుస్థితి
- ★ ఆక్రమణలతో మళ్లిపోని వర్షపు నీరు
- ★ రోడ్డుపైనే నిల్వతో అనునిత్యం అవస్థలు
- ★ పట్టించుకోని అధికారులు, నేతలు

ప్రజాశక్తి -కోటవురట్ల

చిన్నపాటి చినుకు రాలినా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారి చెరువును తలపిస్తోంది. ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలతో వర్షపు నీరు మళ్లిపోయే వీలు లేక, రహదారిపైనే నిల్వ ఉండడంతో వాహన దారులు, పాదచారులను ఇబ్బందులు పడే పరిస్థితి ఉంది. ఇదే మార్గంలో వెళ్లే హోంశాఖ మంత్రి అనితతోపాటు అధికారులు, నేతలకు ఇక్కడ పరిస్థితి తెలిసినా ఏ ఒక్కరూ పట్టించుకోని పరిస్థితి ఉంది.

మండల కేంద్రంలో ప్రధాన రహదారిలో ఆక్రమణ పరిస్థితి ఈనాటిది కాదు. మండల పరిషత్ వద్ద రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలకు పాల్పడడంతో అందరూ ఇబ్బందులు పడే పరిస్థితి. వర్షం కురిసిందంటే ఇక్కడి పరిసర ప్రాంతాల్లోని నీరంతా మండల పరిషత్ వద్దకు చేరిపోతోంది. సమస్య పరిష్కారానికి ఏడాది క్రితం అధికారులు ముందుకొచ్చి, ఆక్రమణలు ఉగుర్తించి డ్రైనేజీ నిర్మాణానికి ఉపక్రమించినా, ఆక్రమణదారులు ప్రతిఘటించడంతో పనులు ముందుకు సాగలేదు. ఇటీవల రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు సమగ్ర సర్వే నిర్వహించగా దాదాపు 15 అడుగుల వరకు ఆక్రమణలకు పాల్పడినట్లు గుర్తించారు, పంచాయతీ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా భవనాలు నిర్మించారని గుర్తించారు. అయితే ఆక్రమణల తొలగింపునకు గానీ, ఇక్కడ రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా చేసేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. నాటి నుంచి నేటివరకు ఆక్రమణదారులదే పైచేయిగా ఉండడం, అధికారులు ఏం చేయలేని పరిస్థితిలో చేతులెత్తేయడంతో ఇక్కడ నీటినిల్వ సమస్యకు పరిష్కారం దొరకడం లేదు. ఇదే మార్గంలోహోంశాఖ మంత్రి అనిత అనేకసార్లు పర్యటించింది. అయితే ఇక్కడి నీటి నిల్వతో పాదచారులు, వాహనదారులు, ముఖ్యంగా కార్యాలయాలకు వచ్చే ప్రజలు, విద్యార్థులు, రైతులు ఇలా అందరూ పడుతున్న అవస్థలు గమనించారో, లేకుంటే తనకెందులే అనుకుని పట్టించుకోకుండా వదిలేశారో తెలియదు గానీ, దీనిపై దృష్టి పెట్టకపోవడం మాత్రం విమర్శలకు తావిస్తోంది. ఇప్పటికైనా అధికారులు, నేతలు స్పందించి నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

మండల పరిషత్ కార్యాలయం ఎదుట చెరువును తలపిస్తున్న రోడ్డు

యథేచ్ఛగా బొగ్గు లారీల ప్రయాణం

- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-పరవాడ

మండలంలోని బొగ్గు లారీలు యథేచ్ఛగా తిరుగుతుండడంతో స్థానికుల జీవితాలను తల్లకిందలవుతున్నాయి. అధికలోడుతో ప్రయాణిస్తున్న భారీ బొగ్గు లారీలు ఎక్కడపడితే అక్కడ నిలిచిపోతూ ట్రాఫిక్‌కు కూడా అడ్డంకిగా మారుతున్నాయి. వీటి మూలంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఈ ట్రాఫిక్ ఇబ్బందులతో రోజూ ఇబ్బందులు పడుతున్నారు.

అధిక లోడ్‌తో వచ్చే లారీలు రోడ్డు మధ్యలో నిలిచిపోవడంతో ఈ మార్గంలో ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. రహదారులపై నిలిచిపోయిన లారీలను దాటేందుకు ఆర్టీసీ బస్సులు, వాహనాలు బారులు తీరుతున్నాయి. ఈ బొగ్గు లారీలు నిబంధనల ప్రకారం ప్రయాణిస్తున్నాయా? ఎంతమేర నిబంధనలు పాటిస్తున్నాయో అధికారులు ఎందుకు పరిశీలించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఇక ఈ బొగ్గు లారీల నుండి వచ్చే ధూళి మూలంగా చుట్టుపక్కల ఇళ్లు, కార్యాలయాలు మసిబారి పోతున్నాయి. కార్యాలయాల్లో ఉన్న పత్రాలు నాశనమవుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. ఈ బొగ్గు కాలుష్యం వల్ల చిన్నారులు, వృద్ధులు తీవ్ర శ్వాసకోశ సమస్యలకు గురవుతున్నారు.

ఈ ప్రాంతంలో బొగ్గు రవాణా సమస్య కొత్తది కాదు. కానీ ఈ లారీల ద్వారా బొగ్గు, దుమ్మూధూళి, కాలుష్యం ప్రజలకు, ఈ ప్రాంతానికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోకపోవడమే పెద్ద సమస్య. బొగ్గు తరలించే యాజమాన్యాలు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా కాలుష్య నియంత్రణ అధికారులు, పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ట్రాఫిక్ నియంత్రణ లేదు. కాలుష్యంపై నియంత్రణ లేదు. ఇది ఎవరి బాధ్యత?' అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇప్పటికైనా జిల్లా రవాణా, పర్యావరణ శాఖ, పోలీసు శాఖల అధికారులు అప్రమత్తమై ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు కనీసం తమ నియోజకవర్గ ప్రజల కష్టాలను గ్రహించి, సంబంధిత అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

రోడ్డు మధ్యలో ఆగిపోయిన బొగ్గు లారీ

దొంగిలించిన బైక్‌పై గంజాయి రవాణా

ఇద్దరు యువకుల అరెస్టు

ప్రజాశక్తి-కె.కోటపాడు : దొంగిలించిన మోటార్ సైకిల్‌పై అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు యువకులను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. కె.కోటపాడు ఎస్ఐ ధనుంజయ్ తెలిపిన వివరాల ప్రకారం... మంగళవారం ఉదయం స్టేషన్ పరిధిలో వాహన తనిఖీలు చేస్తుండగా, ఆ మార్గంలో పల్సర్ బైక్‌పై వచ్చిన ఇద్దరు పోలీసులును చూసి పరుగులు తీశారు. పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. కాకినాడకు చెందిన 21 సంవత్సరాల చక్కా దుర్గాప్రసాద్, వనమాడి జానకిరామ్ ఇద్దరినీ విచారించగా, అరుకు ఏజెన్సీలో గంజాయి కొనుగోలు చేసి, అక్కడే పార్క్ చేసి ఉంచిన బజాజ్ పల్సర్ బైక్‌ను దొంగలించి కాకినాడకు వెళ్తున్నట్లు వెల్లడించారు. వారి నుండి రెండు కేజీల గంజాయి, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. దొంగిలించిన బైక్ డుంబ్రిగూడ పోలీస్ స్టేషన్లో ఇప్పటికే కేసు నమోదైన సొత్తుగా గుర్తించామని ఎస్సై తెలిపారు.

ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించకుండా..

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం తగదు : సిపిఎం

మాట్లాడుతున్న అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి:వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించకుండా, ఇతర సమస్యలు పరిష్కరించకుండా ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ ఎలా నిర్వహిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ప్రశ్నించారు. నక్కపల్లి సిపిఎం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ, నక్కపల్లి మండలంలో ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సెప్టెంబర్ 27న ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, దీనిని వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.భూములు, నివాసాలు త్యాగం చేసిన నిర్వాసితులకు ఆర్ఆర్ ప్యాకేజీ 8 లక్షల 98 వేల రూపాయలు ఇస్తామని ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని ప్రకటించిందని, దీనిని వ్యతిరేకిస్తూ నిర్వాసితులు అనేక రూపాల్లో పోరాడు తున్నా ప్రభుత్వం స్పందించకుండా నిర్వాసితులకు ద్రోహం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 18 సంవత్సరాల నిండిన వారందరికీ కూడా 25 లక్షలు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని, డి పట్టా సాగు భూముల్లో చెట్లకు, షెడ్డులు, బోర్లు, బావులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఒకపక్క నిర్వాసిలంతా 25 లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేస్తుంటే ఈ సమస్యలు పరిష్కారం చేయకుండా ఆ భూములలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు ఏవిధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపడతారని, ఇది పూర్తిగా 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్వాసితులకు 25 లక్షలు ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిర్వాసితులు చేసిన పోరాటంలో, నేటి కూటమి నాయకులు కూడా పాల్గొన్నారని గుర్తు చేశారు. నేడు అధికారంలో ఉన్న కూటమి నాయకులు నిర్వాసితుల సమస్యలను పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. నక్కపల్లిలో భూములు కారుచౌకగా లాక్కొని ప్రైవేటు కార్పొరేట్ ఆర్సెలార్ మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ కు వేలాది ఎకరాలు కట్టబెట్టడం ఎలా అభివృద్ధి అవుతుందని ప్రశ్నించారు. నక్కపల్లి మండలం లో రైతులు దగ్గర మొత్తం భూములు బలవంతంగా సేకరించి ప్రైవేట్ పరిశ్రమలకు కట్టబెట్టి ఈ ప్రాంతంలో వ్యవసాయమే లేకుండా చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర పన్నిందని, దీనిని రైతులు అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల మూసివేత

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని కేఎల్‌బి పట్నం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థి ఉండడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మూసివేయడం జరిగిందని మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏ పాఠశాలలో అయినా ఏ జీరో వన్ నిబంధనల ప్రకారం విద్యార్థుల అడ్మిషన్ లేనట్లయితే సంబంధిత స్థానిక గ్రామ పెద్దల అంగీకారంతో పాఠశాల మూసివేయబడుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ గ్రామంలో పాఠశాలలో ఒక విద్యార్థి మాత్రమే ఉన్నందున మూసివేస్తున్నట్లు తెలిపారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయుడిని అవసరమైన పాఠశాలకు బదిలీ చేస్తామని ఆయన తెలిపారు.

కొనసాగిన దళిత రైతుల నిరసన

నినాదాలు చేస్తున్న దళిత రైతులు

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:మాకవరపాలెం మండలం జి.కోడూరులో క్వారీని రద్దు చేయాలని దళిత రైతులు 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. మంగళవారం జోరు వానలో తడుస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. క్వారీ కారణంగా తమ భూములు నాశనమై, జీవనాధారం కోల్పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నర్సీపట్నం నడిబొడ్డున 35 రోజులుగా నిరసన కొనసాగుతున్నప్పటికీ, స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరెళ్ళ చిరంజీవి, ఏఐ బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు, అప్పారావు, లోవరాజు,చిరంజీవి పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న చేస్తున్న అధికారులు

పాఠశాల్లో మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో చినదొడ్డుగల్లు గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని తహసిల్దారు నరసింహమూర్తి, ఎంపీడీవో డి సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెడుతున్నారో లేదో ఆరా తీశారు. విద్యార్థులకు రుచి,శుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. రాజయ్యపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న రాగిజావను పరిశీలించారు. చినదొడ్డుగల్లు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు.

విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం:నర్సీపట్నంలో రామాంజనేయ బట్టల షాపు యజమాని రాము బాలసదనం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ, వినాయక చవితి సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు, బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వరలక్ష్మి, రజిని, నాగలక్ష్మి పాల్గొన్నారు.

పంపిణీ చేస్తున్న రాము

ఎడతెరిపి లేని వర్షంతో..

అవస్థలు పడ్డ వ్యాపారులు

పూజా సామగ్రి కోసం తడిసి ముద్దయిన భక్తులు

ప్రజాశక్తి -మాడుగుల:మాడుగులలో మంగళ వారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో వినాయక బొమ్మల వ్యాపారం వెలవెలబోయింది. వరుసగా గంటల తరబడి పడిన వర్షం కారణంగా రహదారులపై నీరు నిలవడంతో కొనుగోలుదారులు వినాయక చవితికి సంబంధించిన వస్తువులు కొనడానికి వెళ్లేందుకు ఇబ్బంది పడ్డారు. సాయంత్రం సమయానికి వర్షం కాస్త తెరుపునిచ్చింది. దీంతో పెద్ద సంఖ్యలో ప్రజలు మాడుగుల మార్కెట్‌కి తరలి వచ్చారు. కలువ పువ్వులు, పండ్లు, కొబ్బరికాయలు, అలంకరణ సామగ్రి, గణపతి విగ్రహాలు ఇలా అన్ని రకాల వస్తువులను కొనుగోలు చేయడానికి జనాలు పోటెత్తారు. ఒక్కసారిగా దుకాణాల ముందు రద్దీ పెరిగి వ్యాపారులు జోరుగా వ్యాపారం సాగించారు. వర్షంతో పంట పొలాలన్నీ జలమయంగా మారాయి.

వెలవెల బోతున్న దాకాణాలు

పెన్సిల్ ముల్లుపై బొజ్జ గణపయ్య

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని చిన దొడ్డుగల్లు గ్రామానికి చెందిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత, సూక్ష్మ కళాకారుడు గట్టెం వెంకటేష్ పెన్సిల్ ముల్లు పై బొజ్జ గణపయ్య ప్రతిరూపాన్ని ఆవిష్కరించాడు. బుధవారం వినాయక చవితి సందర్భంగా తన సూక్ష్మ కళ నైపుణ్యంతో పెన్సిల్ ముల్లు పై గణపతిని చెక్కి తన భక్తిని చాటుకున్నాడు. పలువురు అభినందించారు.

పెన్సిల్ ముల్లు పై గణపతి ప్రతిరూపం

ఎరువుల షాపుల్లో అధికారుల తనిఖీలు

-అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణ యజమానులకు షోకాజ్ నోటీసులు - ప్రజాశక్తి వార్తకు స్పందన

తనిఖీలు చేపడుతున్న అధికారులు

ప్రజాశక్తి -మాడుగుల: మండలంలో ఉన్న ఎరువుల షాపులపై మంగళవారం విజిలెన్స్ అదికారులు దాడులు నిర్వహించారు. విజిలెన్స్ అధికారులు జరిపిన దాడుల్లో షాపుల్లో ఉన్న స్టాకుకి రికార్డులలో నమోదు అయిన దానికి పొంతనలేనట్లు గుర్తించారు. ఈనెల 26వ తేదిన ప్రజాశక్తి లో అధిక ధరలకు ఎరువుల విక్రయాలు?అనే వార్త కథనం ప్రచురితం అయ్యింది. దీనికి స్పందించిన విజిలెన్స్ అధికారులు మాడుగుల కేంద్రంలో బాలాజీ పెట్టైజర్ తో పాటు ఘాటీరోడ్డు జంక్షన్లో గల శ్రీ విజయలక్ష్మి, వరలక్షి ఫెర్టిలైజర్స్ పావులను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆ పావులలో ఉన్న నిల్వలను పరిశీలించారు. అలాగే 266.50లకు అమ్మాల్సిన యూరియా 380వరకు విక్రయాలు ఏ విధంగా జరిపారంటూ ఎరువుల షాపుల యజమానులను ప్రశ్నించారు. ఘాటీరోడ్డులో గల రెండు షాపులకు షోకాజ్ నోటీష్లను అందించారు. మూడు షాపుల్లో ఉన్న స్టాకికి సంబంధిచి రికార్డులు సక్రమంగా లేదని గుర్తించిన అధికారులు ఎరువుల వ్యాపారులను ప్రశ్నించారు. 33.75 టన్నుల స్టాక్ కి సంబంధించి మూడు షాపుల్లో రికార్డులు సక్రమంగా లేకపోవడంపై ప్రశ్నించారు. రికార్డులు సక్రమంగా లేని 33.75 టన్నులు (5లక్షల 53వేల) సరుకుకి సంబంధిచి రికార్డులు సరిచేసేంత వరకు అమ్మకాలు జరపడానికి వీల్లేదని వ్యాపారులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏఈ ఏం మధు, ఎన్సై రవి కుమార్, హెచ్సీలు అప్పలనాయుడు, చంద్రశేఖర్, వ్యవసాయశాఖ అధికారిణి అనసూయ, ఏఈవో సతీష్, ఎంపీఈవో జగ్గారావు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా ఆర్టిసి బస్ స్టేషన్

పజాశక్తి- నర్సీపట్నం టౌన్: వర్షం పడితే చాలు నర్సీపట్నం ఆర్టిసి బస్ స్టేషన్ అస్తవ్యస్తంగా మారుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు బస్‌స్టేషన్ ప్రాంగణంలో చెట్టు కూలిపోయి 10 రోజులు పైగా అవుతుంది. ఆ చెట్లు ఇంకా తొలగించ లేదు. అదే విధంగా రోడ్డు నుంచి బస్ స్టేషన్‌లో వెళ్లే మార్గంలో కల్వర్టు కూలి పోవడంతో ప్రయాణికులు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు.వర్షపు నీరు బస్ స్టేషన్ ప్రాంగణంలో చేరడంతో బురదమయంగా మారింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనకాపల్లి, చోడవరం, అడ్డ రోడ్డు ప్లాట్‌పాం వద్ద సరైన సదుపాయాలు లేక వర్షంలోనే ప్రయాణికులు వేచి ఉండి బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు గొడుగులు పట్టుకొని నిలబడాల్సి వస్తోంది. బస్ స్టేషన్లోని మరుగుదొడ్లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉమారిపోయాయి. దుర్వాసనతో ప్రయాణికులు దగ్గరికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

బురదమయంగా ఉన్న బస్‌స్టేషన్

బస్‌స్టేషన్ లోపలికి వెళ్లే మార్గంలో కూలిన పలకలు